వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 15, డిసెంబర్ 2023 16 పేజీలు

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



16 పేజీలో...

**జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ*

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ శివలింగయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా


## హన్మకొండలో ఆగని కబ్జాలు...

# అక్రమ నిర్మాణాలు

- ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చిన కదలని కూడా, రెవిన్యూ అధికారులు
- రాత్రికి రాత్రే కోట్ల రూపాయల విలువ గల ప్రభుత్వ గుట్టభూములు మాయం
- వెలుస్తున్న కమర్షియల్ షెడ్లు
- బఫర్ జోన్‌లో భారీ షెడ్లు నిర్మించిన చర్యలేవి?
- అసలు కబ్జాదారుల వెనుక ఉన్నదెవరు..?

వివరాలు 2 లో..

- సర్వే చేయించండి ప్రభుత్వ స్థలాలను కాపాడండి
- జిల్లా కలెక్టర్‌ను కోరుతున్న హన్మకొండ నగర వాసులు




*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

హన్మకొండ నగరంలో కోట్ల రూపాయల విలువైన స్థలాలపై భూబకాసురులు కన్నేసి కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ గుట్ట స్థలాలను రాత్రికి రాత్రే మాయం చేస్తూ పెద్ద బండరాళ్లను సైతం తొలగించి భారీ కమర్షియల్ షెడ్లను అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నప్పటికి ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చినా కూడా అధికారులు, రెవిన్యూ అధికారులు కన్నెత్తిచూడని వైనం. హన్మకొండ హంటర్ రోడ్డు మేయిన్‌లో సర్వే నెంబర్ 964లో ప్రభుత్వ గుట్ట స్థలాలు ఉండగా అట్టి స్థలాన్ని బఫర్ జోన్‌గా ప్రభుత్వం ప్రకటించిన విషయం విధితమే కాగా గతంలో అక్రమ

## రాష్ట్రంలో త్వరలో బెల్ట్‌షాప్‌లకు...

# చెక్

2 లో..




**గ్రామాల్లో మంచినీళ్ల కంటే మందే ఎక్కువ**

**బెల్టుషాపుల మూసివేతకు చర్యలపై ప్రభుత్వం ఆలోచనలు..!**

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బెల్ట్‌షాప్‌లకు షాక్ తగలనుందని సమాచారం. బెల్టుషాపుల వల్ల గ్రామాల్లో యువకులు మందుకు బానిసవుతున్నారని అనేక కుటుంబాలు వీదుపాలు అవుతున్నాయని బెల్టుషాపుల మూసివేతకు ప్రభుత్వం ఆలోచిస్తు న్నట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లాలోని వివిధ గ్రామాల్లో బెల్ట్‌షాపులు వీపరీతంగా పెరిగి పోవడంతో పెద్దవారితో సైతం యువకులు కూడా మందుకు బానిసవుతున్నారు. దీనంతటికి ఎప్పటికప్పుడు అందు బాటులో బెల్టుషాపులు ఉండడమేనని ప్రజలు అంటున్నారు. మందు విపరీతంగా త్రాగడం వలన తీవ్ర అనారోగ్య

## సమీకృత జిల్లా కలెక్టరేట్ నిర్మాణ...

# పనుల పర్యవేక్షణ

16 పేజీలో...



**నిర్ధేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలి**

**వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

*ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్*

వరంగల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయ భవనాల నిర్మాణ పనుల్లో వేగవం పెంచి నిర్ధేశిత గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం వరంగల్ అజాం జాహిమిల్ గ్రౌండ్స్‌లో వరంగల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణ పను లను కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించి సమర్ధ

## పెరిగిన ....

# చలి తీవ్రత

**మంచు కురుస్తోంది ముప్ప తెస్తోంది**

**ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



వివరాలు 2 లో..

*పరకాల- ప్రభాతవార్త*

రాను రాను చలి తీవ్రత పెరుగుతోంది. ఉదయం 10గంటలైనా రోడ్లపై మంచి వీడడం లేదు. డిసెంబర్ ప్రారంభంతోనే మొదలైన మంచు ప్రభావం ఇప్పుడు మరింత అధికమైంది. చలి పులి మరింత విజృంభిస్తుంది. ఇప్పుడే ఇలా ఉంటే జనవరిలో చలి తీవ్రత మరింత ఉంటుందోననే పల్లె ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రాత్రి పూటతో పాటు పగలు కూడా ఉష్ణోగ్రతలు బాగా తగ్గిపోవడంతో వారం రోజులుగా ప్రజలు చలికి

# పెరిగిన చలి తీవ్రత

**మొదటి పేజీ తరువాయి**



మొదలైన మంచు ప్రభావం ఇప్పుడు మరింత అధికమైంది. చలి పులి మరింత విజృంభిస్తుంది. ఇప్పుడే ఇలా ఉంటే జనవరిలో చలి తీవ్రత మరింత ఉంటుందోనని పల్లె ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రాత్రి పూటతో పాటు పగలు కూడా ఉష్ణోగ్రతలు బాగా తగ్గిపోవడంతో వారం రోజులుగా ప్రజలు చలికి విలవిల్లాడిపోతున్నారు. దీనికి తోడు చలి గాలులు అధికమయ్యాయి. ఒక్కొక్క రోజు అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. తెల్లవారుజాము నాలుగు గంటలకే వ్యవసాయం కుటుంబాలు పొలాల బాట పట్టక తప్పదు. ఈ పరిస్థితిల్లో వారు ఇబ్బందులు పడుతున్నారు. ఆరు గంటలకే ప్రారంభమయ్యే సాధారణ ఉద్యోగ, వ్యాపార రంగ ప్రజల జీవనానికి కూడా అవస్థలు తప్పడం లేదు కొందరు చలిగాలులు తీవ్రతకు రోగాల భారిన పడుతున్నారు.

**ముమ్మరంగా వ్యవసాయ పనులు....**

పరకాల డివిజన్‌లోని మండలాల్లో వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగు తున్నాయి. మరోవైపు వరికోతలు సాగు తున్నాయి. చలి అధికంగా ఉన్నప్పటికి పనులకు వెళ్లడం తప్పడం లేదని రైతులు అంటు న్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి జీవనోపాధి నిమిత్తం ఈ ప్రాంతానికి వచ్చిన ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఎంత చలి ఉన్నా పనులకు వెళ్తున్నారు. కళాశాలలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు చలి భారిన పడుతున్నారు. మంచు కారణంగా వివిధ సమస్యలతో రోజు ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య అధిమైందని వైద్యులు పేర్కొంటున్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే రోగులలో మంచు ప్రభావానికి గురైన వారు అధికంగా ఉంటున్నారు. ఇలా ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

**జాగ్రత్తలు తీసుకోండి....**

ఈ మంచుతో అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బయటకు వెళ్లే సమయంలో రక్షణ చర్యలు పాటించకపోతే శ్వాసకోస సమస్యలు అధికమవుతాయి. వేడి ఆహార పదార్థాలు తీసుకోవడంతో పాటు వేడి నీళ్లు తాగాలి. చల్లటి పానియాలు, ఐస్ క్రీమ్‌ల జోలికి వెళ్లోద్దు. **- ఆకుల సంజీవయ్య, వైద్యులు, పరకాల**



# అసెంబ్లీ స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన రేవూరి

*పరకాల, డిసెంబర్ 14, ప్రభాతవార్త*




తెలంగాణ అసెంబ్లీ నూతన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అతి సామాన్య కుటుంభం నుంచి వచ్చి స్పీకర్‌గా ఎన్నికైన ప్రసాద్ రాజకీయ ప్రస్థానం స్పూర్తి దాయకమని అన్నారు. స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ ఎన్నిక ఆ పదవికే వన్నె తెచ్చిందని చెప్పారు. ప్రజాసమస్యలు, వారి హక్కులపై చర్చిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. శాసన సభలో మంచి సంప్రదాయాన్ని ఏర్పాటు చేస్తారని స్పీకర్‌పై తనకు పూర్తి నమ్మకం ఉన్నట్లు రేవూరి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రంలో త్వరలో బెల్ట్‌షాప్‌లకు చెక్..?

**మొదటి పేజీ తరువాయి**

. జిల్లాలోని వివిధ గ్రామాల్లో బెల్ట్‌షాపులు వీపరీతంగా పెరిగి పోవడంతో పెద్దవారితో సైతం యువకులు కూడా మందుకు బానిసవుతున్నారు. దీనంతతటికి ఎప్పటి కప్పుడు అందుబాటులో బెల్టుషాపులు ఉండడ మేనని ప్రజలు అంటున్నారు. మందు విప రీతంగా త్రాగడం వలన తీవ్ర అనారోగ్య బారిన పడి చిన్నవయసులోనే మరణించడంతో వారి కుటుంబాలు అనాధలుగా మిగిలిపోయి బార్య పిల్లలు రోడ్డున పడుతున్నారు. గ్రామాల్లో ప్రతి పది ఇళ్లకు ఒక బెల్టుషాపు ఉండడం గమనర్హం. రానురాను మద్యం మత్తు యువ తరానికి ఎక్కింది. ఇప్పుడున్న యువతలో త్రాగని వారు చాలా తక్కువే అనడంలో ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. మందుకు బానిస కావడం వలన ఊపిరితిత్తులు పాడై అతి తక్కువ వయసులోనే మరణాలు సంభవిస్తున్నాయని వైద్యులు ఎన్ని జాగ్రత్తలు సూచించినా మత్తుకు బానిసై మరవలేకపోతున్నారు. గ్రామాల్లో ఏ అర్ధరాత్రి తలుపుతట్టినా మంచినీళ్ల కంటే మందే ఎక్కువగా దొరుకుతుందని మహిళలు ఆరో పిస్తున్నారు. దీంతోపాటు విచ్చలవిడిగా గుడుంబా తయారుచేసే వారు త్రాగేవారు ఎక్కువ అవుతున్నారు. గుడుంబా సేవించడంతో అనారోగ్య బారిన పడి మరణాలు సంభ విస్తున్నాయి. గుడుంబా తయారిలో పటిక, యూరియా, కుల్లిపోయిన అరటిపండ్లు, బాగా మరగబెట్టి వారం రోజుల తర్వాత గుండుంబా తయారు చేస్తారు. దీంతో గుడుంబా సేవిం చేవారు తొందరగా రోగాల బారిన పడుతారని ప్రజలు అంటు న్నారు. ఎక్సైజ్ అధికారులు సూచి చూడనట్లు వ్యవ హరిస్తున్నారని ప్రజలు చర్చించు కుంటున్నారు. గ్రామాల్లో ఉన్న బెల్టుషాపులను రద్దు చేయాలని గతంలో మహిళలు, ప్రజాసంఘాలు అనేక పోరాటాలు చేసిన ఫలితం లేకుండా పోయింది. అయితే ఇటీవల జరిగిన ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో బెల్టు షాపులను మూసివేస్తామని హామి ఇచ్చారని ఇప్పుడు అధికారంలోకి వచ్చినందున హామిని అమలు పరుస్తారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎన్ని చట్టాలు తెచ్చినా రాష్ట్రంలో బెల్టుషాపులను మూసివే యలేక పోతు న్నారని నూతన ప్రభుత్వం అయినా ఆ దిశగా చర్యలు తీసుకుంటుందో లేదో మరికొద్ది రోజులు వేచిచూడాల్సిందే.



# వైన్‌షాపు తొలగించాలని ఫిర్యాదు

*పరకాల, డిసెంబర్ 14, ప్రభాతవార్త*



పరకాల పట్టణంలోని భూపాపల్లి రోడ్డులో నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న వైన్‌షాపులను తరళించాలని మహిళా మండలి అధ్యక్షురాలు బండారి రజిత మహిళలతో కలిసి హన్మకొండ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ వైన్ షాపుపై చర్యలు తీసుకోవాలని, ఎక్సైజ్ అధికారులకు చూడవలసిన అధికారులు స్పందించ కుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. వైన్‌షాపు పక్కన విద్యార్థులు చదువుకునే బడి మరోపక్క నిత్యం భక్తులు వెళ్ళేకనుకా దుర్గమ్మ గుడి ఉన్నాయని వైన్ షాపుతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి భూపాలపల్లి రోడ్డులోని వైన్‌షాపులను తరళించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హేమ వీరలక్ష్మి రవళి, కవిత, స్వప్న, స్వరూప, రాజమ్మలు పాల్గొన్నారు.

# హన్మకొండలో ఆగని కబ్జాలు... అక్రమ నిర్మాణాలు

**మొదటి పేజీ తరువాయి**

అక్రమ నిర్మాణాలు చేపట్టినా అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఇదే అదునుగా భావించిన భూ మాఫియా ప్రభుత్వ గుట్ట స్థలాలను కమర్షియల్ ఫ్లాట్లుగా మార్చి 963 సర్వే నెంబర్ పట్టా భూమి కాగా గుట్టభూములు సైతం అందులోనే ఉన్నట్లు నకిలీ పత్రాలు సృష్టించి కొందరు కబ్జాదారులు ఇప్పటికే కోట్ల రూపాయల స్థలాన్ని కబ్జా చేసి షెడ్ల ద్వారా లక్షల రూపాయలు రెంట్లు పొందుతున్నారు. కాగా గతంలో ఓరుగల్లు నగర సీపీగా ఉన్న రంగనాథ్ కబ్జాదారులపై కొరడ జులిపించడంతో కొంత వెనక్కి తగ్గిన భూమాఫియా ఇంతలోనే అసెంబ్లీ ఎన్నికలు రావడం సీపీ రంగనాథ్ బదిలీ కావడంతో భూ కబ్జాదారులు ఊపిరిపీల్చుకున్నారు. కాగా ఎన్నికల బిజీలో అధికార యంత్రాంగం ఉండగా మళ్లి భూకబ్జాదారులు పేట్రేగిపోయారు.





మేయిన్‌రోడ్డుకే గుట్టలను తొలుస్తూ సుమారు వెయ్యి గజాలకు పైగా ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టినప్పటికి అటు కూడా కని రెవిన్యూ కార్పొరేషన్ అధికారులు కన్నెత్తి చూడని వైనం. అసలు ఈ కబ్జా వ్యవహారాల్లో అధికారుల చేతివాటం ఉందనే సందేహాలు వెలువడుతున్నాయి. కబ్జాదారుల వెనుక ఉన్న పెద్దలెవతో తేలాల్సి ఉందని ఇప్పటికైనా హన్మకొండ జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ గుట్ట స్థలాలను మింగుతున్న భూ బకాసురులపై కఠిన చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను ఆపేవిధంగా ఆదేశాలు ఇవ్వాలని హన్మకొండ రెవిన్యూ అధికారులు సైతం సర్వే 963, 964లో సర్వే చేయించి అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ విలువైన భూములను కాపాడాలని హన్మకొండ నగర ప్రజలు కోరుతున్నారు.




**కలెక్టర్ గారు వెంటనే స్పందించండి....**

నగరం నడిబొడ్డున హంటర్‌రోడ్డు మేయిన్‌లో ఉన్న కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ గుట్ట స్థలాలను ఆక్రమించి కమర్షియల్ షెడ్ల నిర్మాణాలు చేపట్టిన కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ వెంనటే స్పందించాలని హన్మకొండ నగర పౌరులు, ప్రజలు కోరుతున్నారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**గూడూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఓ వ్యక్తి మృతి చెందిన విశాద సంఘటన మండలం లోని బ్రాహ్మణపల్లి వద్ద జాతీయరహదారిపై గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన అల్లెం వీరస్వామి (52) అనే వ్యక్తి తన ద్విచక్రవాహనంపై మచ్చర్ల నుండి గూడూరు వైపు వస్తుండగా బ్రాహ్మణపల్లి వద్ద చోటు చేసుకున్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. గూడూరు పట్టణంలోని చంద్రు గూడెం ప్రాంతం లోని బాలికల ఆశ్రమోన్నతపాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న తన భార్యను తీసుకువెళ్లేందుకు వీరస్వామి ద్విచక్రవాహనంపై వస్తుండగా ఈ సంఘటన జరిగింది. రోడ్డుపై ధాన్యం ఆరబెట్టిన చోట ద్విచక్రవాహనం ప్రమాదానికి గురైందని, తీవ్రంగా గాయపడిన వీరస్వామిని అక్కడున్న వారు వెంటనే గూడూరు సిహెచ్‌సికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూనే ఆయన మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ రోడ్డు ప్రమాద సంఘటనపై ఇంకా తమకెలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. వీరస్వామి మృతితో మచ్చర్ల గ్రామంలో విషాదం అలుముకుంది.

# జిడిఎస్ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి



**గూడూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
జిడిఎస్ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని ఆ ఉద్యోగుల సంఘం వరంగల్ డివిజన్ మాజీ అధ్యక్షుడు బొబ్బ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. జిడిఎస్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా మూడవరోజు గురువారం స్థానిక సబ్‌పోస్టాఫీస్ ముందు మండలానికి చెందిన జిడిఎస్ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. తమ డిమాండ్లతో కూడిన కరపత్రాలను ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తమ డిమాండ్ల పరిష్కారం జరగనంతవరకు సమ్మె విరమించబోమన్నారు. కమలేష్ కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపటాలన్నారు. సీనియర్ ఉద్యోగులకు వారి సర్వీస్ ఆధారంగా ఆర్థిక వృద్ధి కల్పించాలని, గ్రూప్ ఇన్సురెన్స్ సౌకర్యంతో పాటు 30రోజులు వేతనంతో కూడిన సెలవులను ఇవ్వాలని అన్నారు. జిడిఎస్ ఉద్యోగులు తమ సేవలను వృద్ధి చేయడానికి కంప్యూటర్లు, ప్రింటర్లు, బ్రాడ బ్యాండ్ నెట్వర్క్ సౌకర్యాలను అన్ని తపాలా కార్యాలయాలకు కల్పించాలని డిమాండ్ చేసారు. జిడిఎస్ ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిడిఎస్ ఉద్యోగులు వెంకటేశ్వర్లు, సూరయ్య, ఉప్పలయ్య, అశ్విని, కిరణ్, కార్తీక్, మహేష్, వెంకటరమణ, వెంకన్న పాల్గొన్నారు.

## నేడు డాక్టర్ బాలగోపాల్ స్మారక ఉపన్యాస కార్యక్రమం

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 14 ప్రభాతవార్త :**
మానవహక్కుల పోరాట యోధుడు, కేయూ గణిత శాస్త్ర విభాగ విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ కె.బాలగోపాల్ 13వ స్మారక ఉపన్యాస కార్యక్రమం విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ సెమినార్ హాల్‌లో ఈనెల 15(శుక్రవారం) ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత చరిత్ర అధ్యాపకులు, మానవహక్కుల కార్యకర్త ఎ.చంద్రశేఖర్, మానవహక్కులు-ప్రజాస్వామ్యంపై స్మారక ఉపన్యాసం చేస్తారని, ఈ కార్యక్రమానికి వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షత వహిస్తారని, విద్యార్థులు, పరిశోధకులు, బోధనేతర సిబ్బంది హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

## మగపేట నుండి కేరళలోని శబరిమలకు ప్రత్యేక బస్సు

**ప్రభాతవార్త- బాలసముద్రం:**
మంగపేట నుండి కేరళలోని శబరిమలకు ప్రత్యేక ఆర్టీసి బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నట్లు వరంగల్ డిపో మేనేజర్ శ్రీ.జి.సురేష్ తెలియజేశారు. మంగపేట నుండి శబరిమళకు మూడు వేల కిలో మీటర్లు ఉంటుందని ప్రతి కిలో మీటర్‌కు 65రూపాయలు చొప్పున టికెట్ చార్జి ఉంటుందని తెలియజేశారు. ఇట్టి సదుపాయాన్ని అయ్యప్ప భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ శ్రీమతి జ్యోత్స్న, అమల, కంట్రోలర్ ఏక స్వామి, పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములు వరంగల్ టూ డిపో మేనేజర్‌ని క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించి ప్రత్యేక బస్సు సర్వీసు కోసం 9959226048, 8919937008ని సంప్రదించాలని కోరారు.

## కస్తూరిబా విద్యార్ధులకు బుక్స్ పంపిణీ



**భీమదేవరపల్లి డిశంబర్ 14, ప్రభాతవార్త:**
కస్తూరిబా పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ లైన్స్ క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ గజ్జల పద్మజ చేతుల మీదుగా పంపిణీ చేశారు. గురువారం రోజున చార్టర్ ప్రెసిడెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బుక్కుల పంపిణీ చేసిన అనంతరం పద్మజ మాట్లాడుతూ.. విద్యార్థులు అందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మొదటి ర్యాంకు మీరే సాధించవచ్చు అని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, జోనల్ చైర్మన్ కిరణ్, ఉప్పల ప్రవీణ్, వైస్ ప్రెసిడెంట్ గుడిగందుల కిషోర్, ఊసకోయిల ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మూరె కుమార్, ఉదయ్, శ్రీనాథ్, రమేష్, గోపాల్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకు కొనుగోళ్లు.. రైతులు ఆందోళన చెందవద్దు..

**ప్రభాతవార్త ములుగు 14, డిసెంబర్ :** నిబంధలన మేరకు వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని డిఎం రాములు తెలిపారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, రైతులు పండించిన ధాన్యంను సెంటర్ల ద్వారా కొనుగోలు పూర్తి చేస్తామని అన్నారు. రైతులు ఆయా సెంటర్లలో విక్రయించిన వారం రోజుల్లో అట్టి డబ్బులు వారి ఖాతల్లో జమ అవుతాయని ఆయన తెలిపారు.

# లక్ష్మీదేవిపేట మత్స్య సహకార సంఘంమాజీ చైర్మన్ గుండ్ల సాంబయ్య మృతి

నివాళులర్పించిన సంఘం చైర్మన్ సాద శంకర్



**వెంకటాపూర్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**
వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన మత్స్య సహకార సంఘం మాజీ చైర్మన్ గుండ్ల సాంబయ్య (56) అనారోగ్యంతో గురువారం తెల్లవారు జామున మృతి చెందాడు. గత కొద్ది రోజులుగా అనారోగ్యం పాలైన ఆయనను కుటుంబ సభ్యులు వరంగల్ లోని ఓ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స జరిపించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందగా ఆయన స్వగ్రామాని తీసుకు వచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. కాగా ప్రస్తుత లక్ష్మీదేవిపేట మత్స్య సహకార చైర్మన్ సాద శంకర్, వైస్ చైర్మన్ గోండ సారంగపాణి, డైరెక్టర్లు గొడుగు సదయ్య, ఏదుల రాజ్ కుమార్, మాజీ అధ్యక్షుడు ఎద్దు మొగిలి, పీఏసీఎస్ డైరెక్టర్ ఎంబటి సదయ్య, చిమ్నబోయిన రాజయ్య, గుండ్ల లచ్చులు, ఎంబటి రవి తదితరులు పాల్గొని ఆయన మృత దేహానికి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## నేరాలు-దారుణాలు

## ఉరి వేసుకొని వివాహిత మృతి



**ఐనవోలు, డిసెంబర్14, ప్రభాతవార్త**
ఉరి వేసుకొని వివాహిత మృతి చెందినట్లు ఐనవోలు ఎస్సై వంగాల నవీన్‌కుమార్ గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన కథనం ప్రకారం ములుగు జిల్లా రామచంద్రపురం గ్రామానికి చెందిన చీకట్ల కుమారస్వామి కుమార్తె అలుగునూరి హారిక(20) ఐనవోలు మండల కేంద్రానికి చెందిన అలుగునూరి నాగరాజు గత ఎనిమిది నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. గడిచిన రెండు నెలల నుండి ఐనవోలులో తమ అత్తగారి ఇంటి వద్దనే ఉన్నారు. ఈ క్రమంలో వరకట్నం కోసం వేధించడం వల్ల బుధవారం సాయంత్రం 6 గంటల సమయంలో హారిక భర్త ఇంట్లోనే ఉరి వేసుకొని మృతి చెందారు. మృతురాలి తండ్రి చీకట్ల కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## బైక్,కరెంట్ మోటార్ అపహరణపై పోలీసులకు పిర్యాదు

**నడికూడ, ప్రభాతవార్త:**
నడికూడ మండల కేంద్రంలో బైక్,కరెంట్ మోటార్ అపహరణ జరిగిందని గ్రామానికి చెందిన గుర్రం కిరణ్ పోలీసులకు పిర్యాదు చేశారు. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుర్రం కిరణ్ తండ్రి సమ్మయ్య వయస్సు 46 బస్టాండ్ సమీపంలోని తన ఇంటిని ఇంతకు ముందు వైన్‌షాపుకు కిరాయి ఇవ్వగా ఇటీవలే వారు కాళీ చేయడంతో ఇంట్లో ఎవరూ ఉండకపోవడంతో తాళం వేశారు. ఇంటి వరండాలో తన హీరో హోండా బైక్(ఏపి36ఏడి5310)రెండు కరెంట్ మోటార్లు పెట్టగా గురువారం ఉదయం సమయంలో తన తల్లి అగు కళావతి ఇంటి దగ్గరి వెళ్ళి చూడగా బైక్,మోటార్లు కనిపించడం లేదని చెప్పగా అపహరణ జరిగిందని పోలీసులకు పిర్యాదు చేశారు. బైక్,మోటార్ల విలువ సుమారు 28 వేల విలువ ఉంటుందని తెలిపారు. సదరు వ్యక్తులకు గుర్తించి చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని పరకాల పోలీసులకు పిర్యాదు చేయగా దర్యాప్తు చేస్తున్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసిన చెన్నోజు సర్పంచులు తుమ్మేటి రాజిరెడ్డి, మాడ ప్రకాశ్



**వెంకటాపూర్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ ఆధ్వర్యం లో కాంగ్రెస్ నాయకులు గురువారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఏకగ్రీవంగా ఎంపికైన స్పీకర్‌ను కలిసిన వారిలో రామంజపూర్ సర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డి, నారాయణ గిరిపల్లె సర్పంచ్ మాడ ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

## స్పీకర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ములుగు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ నూతన స్పీకర్‌గా గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హైదరాబాద్‌లో ములుగు జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రియాజ్ మీర్జా లు కలిసి పుష్ప గుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారితో పలువురు ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రులను ఆశీర్వదించిన కాళేశ్వర ఆలయ అర్చకులు





**కాళేశ్వరం, డిసెంబర్ 14, ప్రభాతవార్త**

మంథని శాసన సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఐటి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గురువారం రోజున పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా హైదరాబాద్ లోని వారి స్వగృహంలో శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర దేవస్థానం తరపున వేద పండితులు అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖని మర్యాద పూర్వకంగా కలుసుకొని ముక్తీశ్వర స్వామి వారి శేష వస్త్రములు, ప్రసాదం అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్.మహేష్, సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్, ప్రధాన అర్చకులు త్రిపురారా కృష్ణమూర్తి శర్మ, వేద పండితులు వైకుంఠ పాండ, ముఖ్య అర్చకులు ఫణీంద్ర శర్మ, శరత్ చంద్ర శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రేస్ ప్రభుత్వంలోనే ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం

**నూతన ప్రభుత్వానికి ఉద్యోగ,ఉపాధ్యాయుల సహకరిస్తారు**

**ములుగు ఉద్యోగ ఉపాధ్యాయ జాక్ కన్వీనర్ ఎం.నాగేశ్వర్ రావు**

**ములుగు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**

కాంగ్రేస్ ప్రభుత్వ పాలనలోనే ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని, నూతన ప్రభుత్వానికి ములుగు జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయులు పూర్తి మద్దతు తెలియజేస్తుందని జాక్ కన్వీనర్ ఎం. నాగేశ్వర్ రావు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన ప్రభాతవార్త విలేకరితో మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, అన్ని వర్గాల జీవోల ద్వారా ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆయన ఆవేదన చెందారు. ఉద్యోగ నాయకుల పేరుతో కొంత మంది రాష్ట్ర నాయకులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం లక్షలాది మంది ఉద్యోగుల జీవితాలతో ఆడుకున్నారని ఆయన తెలిపారు. పాల ప్యాకెట్ల సంఘాలు, పూల గుత్తుల సంఘాను ప్రస్తుత ఉద్యోగులు తరిమి కొట్టే రోజులు వచ్చాయని, ప్రస్తుతం ఏర్పడిన ప్రజా ప్రభుత్వాలకు ఉద్యోగులు పూర్తిగా సహకరిస్తారని నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. ఉద్యోగుల రావాల్సి న బెన్ఫిట్స్ కాంగ్రేస్ ప్రభుత్వం ఇస్తుందని, పెండింగ్‌లో ఉన్న 3 డీఏలు, పీఆర్సీ, హెల్త్ కార్డులు, విఆర్ఓ, విర్ఏ ల సర్వీసు విషయాలు, 317 జీవీ బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. అలాగే ఉద్యోగస్తుల కోసం ఇంటి స్థలాలు ఇచ్చేందుకు గాను జిల్లా కేంద్రంలో 10 ఎకరాల స్థలం సేకరించాలని ఆయన ప్రభుత్వాని కి తెలిపారు.

# బాబోయ్ ఇదేం చలి.. ఇంకా రెండు రోజులు ఇదే పరిస్థితి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**





అసలే చలికాలం.. ఆపై మార్గశిర మాసం కావడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో గత వారం రోజులుగా చలి తీవ్రత రోజు రోజుకు పెరుగుతుంది.. ఉష్ణాగ్రతలు రోజు రోజుకు పడిపోతుండడంతో గురువారం చలి దానికి తోడు చల్లటి ఈదురుగాలులు తోడవడంతో ఒక్కసారిగా ప్రజలను ఇళ్ల నుండి బయటకు రాకుండా చలి గజగజ వణికిస్తుంది. రామగుండం వాతవారణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం 14.6 డిగ్రీ సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ చలి ఈదురుగాలుల తీవ్రత వల్ల వృద్దులు, చిన్నారులు, ఇస్నోఫిలియా వ్యాధి గ్రస్తులు చలి భారిన పడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ సూచనలు చేస్తున్నారు. మరో రెండు రోజుల పాటు చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతవరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. గ్రామాలలో ఖరీఫ్ సీజన్ వ్యవసాయ పనులు ఇప్పుడిప్పుడే మొదలవుతుండడంతో పశువులు సైతం బయటకు రాలేకపోతున్నాయి. మనుషులతో పాటు కోతులు సైతం చలిని తట్టుకోలేక గుంపుగుంపులుగా అంటిపెట్టుకుని కాలాన్ని గడపుతున్నాయి. గ్రామాలలో ప్రజలు చలిమంటలు కాగుతున్నారు. ఏదిఏమైనప్పటికి డిసెంబర్ చివరి వరకు చలి తీవ్రత నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్యులు పేర్కొంటున్నారు.

# హుజురాబాద్ డివిజన్‌లో భారత తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్‌లోని హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో గురువారం భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రామీణ డక్ సేవకులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం దేశవ్యాప్తంగా నేటి నుండి తలపెట్టిన నిరవధిక సమ్మెకు హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా హుజురాబాద్ తపాలా కార్యాలయం ముందు చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఎన్ఎఫ్‌పిఈ భాగస్వామ్య సంఘాలైన గ్రూప్-సి, గ్రూప్-డి సంఘాల నాయకులు హాజరై తపాలా ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈ సమ్మె కార్యక్రమంలో పాల్గొన్న భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్-సి రాష్ట్ర అధ్యక్షులు ఊకంటి మహేందర్ మాట్లాడుతూ పోస్టల్ శాఖలో నాటి బ్రిటిష్ కాలం నుండి సమస్యల వలయంలో మగ్గిపోతున్న గ్రామీణ డక్ సేవకుల ఉద్యోగుల జీవితాల్లో ఇప్పటి వరకు ఎలాంటి మార్పు రాకపోవడం శోచనీయ మన్నారు.




## గుడుంబా స్థావరాలపై దాడులు



**రేగొండ, డిసెంబర్14, ప్రభాతవార్త**

రేగొండ మండలంలోని రావులపల్లిలో భూపాలపల్లి ఎక్సైజ్ శాఖ అధికారులు గుడుంబా స్థావరాలపై గురువారం దాడులు నిర్వహించారు. భూపాలపల్లి ఎక్సైజ్ ఎస్ఐ మాన్‌సింగ్ కథనం ప్రకారం పక్కా సమాచారం మేరకు గుడుంబా తయారీకి ఉపయేగించే సామాగ్రిని ద్వంసం చేసినట్లు తెలిపారు. 24 లీటర్ల గుడుంబాను, గుడుంబాను తయారు చేసే ఐదు కీలోల డ్రై ఈస్ట్‌ను స్వాదీనం చేసుకోని 600 లీటర్ల బెల్లం పానకంను ద్వంసం చేసినట్లు తెలిపారు. గుడుంబా తయారీకి పాల్పడిన పెండ్యాల సుగుణ, పెండ్యాల రాజులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో హెడ్ కానిస్టేబుల్ రఘుపతి, రాజేందర్, బాలక్రిష్ణ, నరేష్, రాజేష్, ముజీపర్ తదితరులు పాల్గొన్నారు.

## అవిశ్వాసం నెగ్గేనా...?

**క్యాంపుకు తరలిన ll మంది బిఆర్ఎస్ ఎంపిటీసీలు**

**రాజీనామా యోచనలో ఎంపిపి లక్ష్మిరవి**

**రేగొండ, డిసెంబర్14, ప్రభాతవార్త**

రేగొండ ఎంపీపీ పున్నం లక్ష్మి రవిపై ఎంపీటీసీలు పెట్టిన అవిశ్వాసం నెగ్గేనా అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈనెల 18న మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు అవిశ్వాసంపై సమావేశం ఏర్పాటు చేయగా ఇప్పటికే బిఆర్ఎస్‌కు చెందిన 11 మంది ఎంపిటీసీలు క్యాంపుకు తరలివెళ్లారు. గత నెల 20న మండలంలోని ఎంపిటీసీలు ఎంపిపిపా అవిశ్వాస తీర్మాణ పత్రంను ఆర్డీవోకు అందజేశారు. ఈనెల 18న సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలో 17 ఎంపిటీసీ స్థానాలుండగా ఇండిపెండెంట్ ఇద్దరు, కాంగ్రేస్ నుండి ఒకరు గెలుపొందగా బిఆర్ఎస్ నుండి 14 మంది విజయం సాదించారు. ఈ క్రమంలో ఎంపిపి పదవి బిఆర్ఎస్‌లో కొనసాగిన పున్నం లక్ష్మిరవికి లభించింది. ఎంపిపి అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రేస్ పార్టీలో చేరారు. భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి తనకు తగినంత గుర్తింపు ఇవ్వటం లేదనే నెపంతో బిఆర్ఎస్‌ను విడిచి కాంగ్రేస్‌లో చేరటం జరిగింది. కాగా గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు ఎంపిపి లక్ష్మిపై బిఆర్ఎస్ ఎంపిటీసీలు అవిశ్వాస తీర్మాణం చేశారు. గండ్ర వెంకటరమణారెడ్డి ఓడిపోవటంతో కాంగ్రేస్ అభ్యర్ధి గండ్ర సత్యనారాయణరావు గెలుపొందటంతో ఎంపిపి దంపతులు అవిశ్వాసం వీగిపోయిందని భావించారు. కానీ రెండు రోజుల క్రితం బిఆర్ఎస్‌కు చెందిన 11 మంది ఎంపిటీసీలు గండ్ర వెంకటరమణారెడ్డి క్యాంపుకు తరలివెళ్లారు. మిగతా ఆరుగురు ఎంపిటీసీల్లో నలుగురు కాంగ్రేస్‌లో చేరగా కనుపర్తి ఎంపిటీసి సుష్మస్వరాజ్ అమెరికాలో ఉన్నారు. గూడపల్లి ఎంపిటీసీ రవీందర్‌రావు క్యాంపుకు వెళ్లలేదని సమాచారం. ఎంపిపి పున్నం లక్ష్మిరవి విషయంలో సీరియస్‌గా తీసుకున్న గండ్ర వెంకటరమణారెడ్డి పదవి నుండి తొలగించటం కోసం క్యాంపుకు తరలించినట్లు సమాచారం. దీంతో ఎంపిపి పదవికి రాజీనామా చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలిసింది.

### జాతీయ స్థాయి జిమ్నాస్టిక్ పోటీలకు ఎంపికైన

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

ప్రభాతవార్త- సుబేదారి:
హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి జిమ్నాస్టిక్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెలలో డిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడానికి కళాశాలకు చెందిన జీ.అనూష, వేణు ప్రవార్షిక, జీవన్‌కుమార్, వర్షిత్ రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధర్మేందర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి క్రీడలు ఎంతో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని అప్పుడే ఒకే ఉన్నతమైన లక్ష్యాన్ని సాధించగలుగుతామని చెప్పారు. జాతీయ స్థాయిలో కూడా మంచి పథకాలను సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు



మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్‌రెడ్డి, ఘనతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్‌కి ఎంపికైన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిలు



ప్రభాతవార్త- సుబేదారి:
హనుమకొండ ప్రభుత్వ జూని యర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్‌కి ఎంపిక య్యారు. విద్యార్థులు కే.అంజలి, కే.పూజిత, సిహెచ్ నేహ, టి.సుప్రజ, ఎం. పూజకు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. ధర్మేంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మన జాతీయ క్రీడ హాకీలో కళాశాల విద్యార్థినిలు చక్కని ప్రతిభ చూపించడం సంతోషకరమని అన్నారు. రాష్ట్ర స్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో కూడా ఎన్నికైన మన కళాశాల ప్రతిష్టను పెంచాలని కోరుతూ విద్యార్థినీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజాసింగ్ చీడపురుగు



ప్రభాతవార్త- బాలసముద్రం:
ప్రజాస్వామిక వ్యవస్థలో రాజాసింగ్ చీడపురుగు ప్రజల తీర్పును సవాల్ చేస్తున్న రాజాసింగ్ వంటి చీడపురుగులను తన్ని తరుమాలని కాంగ్రెస్ నాయకులు డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. పదేళ్ల అప్రజాస్వామిక, నియంత పాలనకు వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పును అపహాస్యం చూస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను సవాలు చేస్తున్న బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్‌ను ప్రజలే తరిమి కొడుతారని ఒక ప్రకటనలో హెచ్చరించారు. తెలంగాణలో మత చిచ్చు పెట్టడానికే అన్నట్లు పదే పదే పరమత ద్వేషాన్ని చిమ్ముతూ దేశవ్యాప్తంగా చి కొట్టబడ్డ రాజాసింగ్‌కు బుద్ధి రావడం లేదని మండిపడ్డారు. తాజాగా కాంగ్రెస్ నూతన ప్రభుత్వం కూల్చుతామంటూ మాట్లాడడంపై బిజెపి రాజకీయాలు ఎంటో అర్థం అవుతున్నాయన్నారు.

## బ్రోచర్‌ను విడుదల చేసిన కేయూ వీసీ

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 14 ప్రభాతవార్త :



ఈనెల 24వ తేదీన జాతీయ వినియోగదారుల దినోత్సవం సంద ర్భంగా "ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్" ఆధ్వర్యంలో నిర్వహించు సెమినార్‌కు వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్‌ను ఆహ్వానించారు. ఈసందర్భంగా సంస్థ వరంగల్‌జిల్లా చైర్మన్ శ్రీదేవ సాంబమూర్తి, తెలంగాణ రాష్ట్ర వైస్‌చైర్మన్ అనిత రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, వైస్‌చైర్మన్ పాండురంగ విటల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీశ్వర్‌కు సంబంధించిన బ్రోచర్‌ను కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ విడుదల చేశారు.

## సమస్యలను మంత్రులు, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లాలి



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 14 ప్రభాతవార్త :
కేయూ టీటీఎస్ఎఫ్ వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వెంకట్‌నాయక్ మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే మంత్రులు, గిరిజన ఎమ్మెల్యేలను సన్మానించుకునే కార్యక్రమాన్ని గిరిజన ఉద్యోగ, ప్రజా, విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కేయూ టీటీఎస్ఎఫ్ తరుపున అధికసంఖ్యలో పాల్గొనాలని, గిరిజన విద్యార్థులు, ఉద్యోగుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లాలని వెంకట్‌నాయక్ తెలిపారు. కార్యక్రమంలో నాగరాజు, ప్రేమ్, ప్రసాద్, రాజు, సుధాకర్, నవీన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ

పరకాల ఆర్డీవో శ్రీనివాస్
పరకాల, డిసెంబర్ 14, ప్రభాతవార్త
అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ చేపట్టడం జరుగుతుందని ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. ఓటరు జాబితా రూప కల్పనపై పోలింగ్ బూత్‌లలో సౌకర్యాలపై వివిధ రాకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం ఆర్డీవో కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకొని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యచరణ అమలు స్తున్నామని తెలిపారు. నవరి 6, 2024న ముసాయదా ఓట రు జాబితా విడుదల చేస్తామని, జనవరి 22, 2024 వరకు సదరు జాబితాపై అభ్యంత రాలను, నూతన ఓటరు దరఖాస్తులను సమర్పి ంచవచ్చని శ్రీనివాసాస్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 2, 2024లోగా అభ్యంతరాలను ఓటర్ క్లెయిమ్స్‌ను పూర్తి స్థాయిలో పరిష్కరించి ఫిబ్రవరి 8, 2024 తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని పేర్కొ న్నారు. నూతన ఓటరు దరఖాస్తుల స్వీకరణ కోసం పోలింగ్ కేంద్రాల వద్ద శనివారం, ఆదివారం ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆ రోజు బూత్ స్థాయి ఏజెంట్లు సైతం బూత్ స్థాయి అధికారులతో అందు బాటులో ఉంటారని తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను మాట్లాడుతూ పట్టణంలోని



కొన్ని పోలింగ్ బూత్‌లలో కనీస సౌకర్యాలు లేనందున వాటిని అనుకూలనమైన చోటుకు పోలింగ్ బూతులు మార్చాలని కోరారు. పోలింగ్ బూతులలో ఉన్న కుటుంబ సభ్యులు అందరి ఓట్లు ఒకచోటుకు 8 ఫారం ద్వారా మార్పిడి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పరకాల, నడికూడ, దామెర, ఆత్మకూరు, సంగెం మండ లాల తహసీల్దార్లు నాయిని, జగన్‌మోహన్‌రెడ్డి, సత్యనారాయణ, జ్యోతిలత, సురేష్, రాస్‌కుమార్, ఎన్నికల ఇంచార్జి విజయలక్ష్మి, సిబ్బంది బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లూరి శ్రీనివాస్, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# హన్మకొండ వార్త

## బిగాస్ ఎలక్ట్రిక్ బైక్ షోరూం ప్రారంభం



పర్వతగిరి, డిసెంబర్ 14, ప్రభాతవార్త
పర్వతగిరి మండల కేంద్రంలోని అల్లూరి సీతారామరాజు సెంటర్లో రుక్మాల ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధుల ఆధ్వర్యంలో బిగాస్ ఎలక్ట్రిక్ బైక్ షోరూం గురువారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రుక్మాల ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిదులు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని రానున్న కాలంలో పెట్రోల్‌తో నడిచే బైకులను కొనలేని పరిస్థితి వస్తుందన్నారు. ఈ క్రమంలో పర్యావరణం, కాలుష్యం కాకుండా ఉండడానికి ఎలక్ట్రిక్ బైకులు ఎంతో ఉపకరిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిగాస్ షోరూం నిర్వాహకులు మంజల సన్నీ, బోయినపల్లి ప్రమోద్, బోనగిరి దుర్గేష్, కొత్తపెల్లి రాకేష్, దండంపెల్లి సతీష్, పసునూరి వినీష్, జంగిలి భాస్కర్, నీరటి శేఖర్, ప్రశాంత్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చేయూత

పర్వతగిరి, డిసెంబర్ 14, ప్రభాతవార్త



మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు తమవంతు సహా యంగా ఆర్థిక సహాయాన్ని అందిం చారు. మండలంలోని జమాల్ పురం గ్రామంలో కొల్లూరు దూడయ్య అనే వ్యక్తి అకాల మరణంతో చనిపోవడం జరిగింది కావున వారి కుటుంబానికి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జన్ను కనకయ్య, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.

## గ్రామీణ తపాలా ఉద్యోగుల న్యాయమైన సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

– హన్మకొండ డివిజన్ కార్యదర్శి బొద్దున వెంకటేశ్వర్లు

పరకాల, డిసెంబర్ 14, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖలో పనిచేస్తున్న జిడిఎస్ ఉద్యోగుల న్యాయమైన సమస్యల ను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ... దేశవ్యాప్తంగా జిడిఎస్‌జేపీసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం పరకాల సబ్‌డివిజన్ పరిధిలోని గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం హన్మకొండ డివిజన్ కార్యదర్శి బొద్దున వెంకటేశ్వర్లు హాజరై ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2016లో గ్రామీణ తపాలా ఉద్యోగుల పని పరిస్థితుల వేతనాల పరిశీలన కోసం నియమించబడిన కమలేష్ చంద్రకమిటీ రిపోర్ట్స్ అమలు పరచకుండా కేంద్ర ప్రభుత్వం కావాలని గ్రామీణ తపాల ఉద్యోగు లను నిర్లక్ష్యం చేస్తుందని వారు ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వివిధ రకాల తపాలా సేవలతో పాటు ఆసరా పెన్షన్ డబ్బులు, ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు డబ్బులు ఎఈపీఎస్ ద్వారా మినీ ఏటీఎంలా ప్రజల అవసరాలకు గ్రామీణ ప్రాంతాలలో డబ్బులు అందజేస్తున్న తమకు కేవలం 4 మరియు 5గంటలే పనిచేస్తున్నా ఉద్యోగులుగా గుర్తిస్తూ తమకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. జిడిఎస్‌లకు 8గంటల పని పెన్షన్‌తో సహా అన్ని రకాల ప్రయోజనాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సబ్ డివిజన్ బాధ్యుడు పెరుమాండ్ల తిరుపతి, లక్ష్మీనారాయణ, కిషన్‌ప్రసాద్, నేరేళ్ల రాజు, ఎండి. షఫీ, నిర్మల, వెంకటేష్, శ్రీలతదేవి, కోమల, సబ్ డివిజన్ జీడీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి

**సీతక్కను కలిసిన వెంకటాపూర్ నాయకులు**
**హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన వెంకటాపూర్ కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు సూర్యనారాయణ**
**వెంకటాపూర్ మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు మూడ వీరేష్**



**ములుగు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** ములుగు ఎమ్మెల్యేగా ఎన్నికై సిఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన డా. దనసరి అనసూయ సీతక్కను హైదరాబాద్‌లో కాంగ్రేస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ అధ్యర్యంలో వెంకటాపూర్ మండల కాంగ్రేస్ నాయకులు, సర్పంచులు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకా ంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వెంకటాపూర్ మండల ఎస్టీ సెల్ మూడ వీరేష్, రామంజపూర్ సర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డి, నారాయణగిరి పల్లె సర్పంచ్ మాడ ప్రకాశ్, బూర్గుపేట సర ్పంచ్ చేడ సారంగం, సింరకుంట పల్లె సర్పంచ్ భాస్కర్ల రాంబాబు, కేశపూర్ సర్పంచ్ కొయ్యల జయలక్ష్మీ, నర్సా పూర్ సర్పంచ్ పాముకుంట్ల భద్రయ్య, భౌసింగ్ పల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు బొడ్డు రామన్న, వక్కల రాజేందర్, పబ్బ రవి, మాట్ల ప్రతాప్ రెడ్డి, యాట నర్సయ్య, జర్పుల శ్రీను తదితరులు కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి సీతక్క స్వగ్రామానికి బస్సు సౌకర్యం

**సంతోషంలో జగ్గన్నపేట, పత్తిపల్లి, పొట్లాపూర్ గ్రామస్థులు**
**ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**వరంగల్ 2 డిపో మేనేజర్ సురేష్, ఏడిఎం జ్యోత్స్న**



**ములుగు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మ ంత్రి డా. దనసరి అనసూయ సీతక్క స్వగ్రామం జగ్గన్నపేటకు గురువారం బస్సు ప్రారంభమైంది. దీనితో జగ్గన్నపేటతో పాటు పత్తిపల్లి, పొట్లాపూర్‌తో పలు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ములుగు నుండి జగ్గన్నపేట గ్రామానికి ఆర్టీసీ బస్సు నడుస్తుండగా, ప్యాసింజర్లు సరిగా బస్సులో ఎక్కడం లేదని, దీనితో ఆర్టీసీకి నష్టం వస్తుందని, ఆర్టీసీ అధికారులు బస్సును రద్దు చేశారు. ఎన్నో సార్లు ప్రజలు ఈ రూట్‌లో బస ్సను పునరుద్ధరించాలని కోరినప్పటికీ ఎవరు పట్టించుకోలేదు. దీనితో నిరాశ చెందిన ప్రజలు విధిలేక ఆటోలు, జీపులు, టాటా ఏసీలలో ప్రయాణం చేస్తుండే వారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస పార్టీ అధికారంలోకి రావడం, ములుగు ఎమ్మెల్యే సీతక్క గెలుపొంది, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. దీనితో స్పందించిన మంత్రి సీతక్క ఈ ప్రాంత ప్రజల సమస్యను దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ ఉన్నతాధికారులను ఆదేశిం చారు. మంత్రి ఆదేశంతో ఆర్టీసీ అధికారులు రూట్ సర్వే జరిపి గురువారం బస్సును పునరుద్ధరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం పాలన చేపట్టడం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలోని మహిళలకు ఉచిత బస ్సు సౌకర్యం కల్పించడం, బస్సు తమ గ్రామానికి రావడంతో మహిళలు అధిక సంఖ్యలో బస్సులో ఎక్కి ప్రయాణం చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. కాగా బస్సు హన్మకొండ నుండి ములుగు మీదుగా మదనపల్లి, జగ్గన్నపేట, చిన్న గుంటూరు పల్లి, పత్తిపల్లి, పొట్లాపూర్ గ్రామాలకు రోజుకు మూడు ట్రిప్పులు నడుస్తుందని డిఎం సురేష్, ఏడిఎం జ్యోత ్స్న తెలిపారు, హన్మకొండలో ఉదయం 7 గంటలకు, 11.40 గంటలకు, సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభవుతాయని, రిటర్న్ జర్నీలో పొట్లాపూర్ నుండి ఉదయం 9.20 గంటలకు, మధ్యాహ్నం 2.10 గంటలకు, సాయంత్రం 6.50 గంటలకు ఉంటుందని వారు తెలిపారు. ఆర్టీసీ బస ్సు ప్రయాణం సురక్షితమని, ప్రతి ఒక్కరు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ఎస్‌సిఎస్‌ఎంహెచ్ హాస్టల్ కోసం విద్యార్థుల ఎదురు చూపులు

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి**




**ములుగు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** ఎస్‌సిఎస్‌ఎంహెచ్ హాస్టల్ లేకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్నారని, హాస్టల్ కోసం విద్యార్థులు ఎదురు చూస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత ్వం పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి ములుగు జిల్లా కేంద్రంలో ఎస్‌సిఎస్‌ఎంహెచ్ హాస్టల్‌ను మంజూరు చేస్తామని హామీలు ఇచ్చి ఏజెన్సీ ప్రాంతాల నుండి వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, మంగపేట, ఏటురునాగారం, తాడ్వాయి ప్రాంతాల నుండి ములుగు జిల్లా కేంద్రంలో చదువుకునే విద్యార్థులకు ఎస్సీ ఎస్ఎంహెచ్ హాస్టల్ లేక విద్యార్థులు గతం నుంచి రూం కిరాయిలు తీసుకొని ఉంటున్నారు. విద్యార్థులకు రూం రెంట్ కట్టలేక తినడానికి తిండి లేక విద్యార్థులు చదువు మధ్యలోనే ఆగిపోతుందని వారు అన్నారు. గత ప్రభుత్వానికి అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని ఆయన ఆవేదన చెందారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే హాస్టల్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# టీఎన్జీవోస్ గోవిందరావుపేట యూనిట్ అధ్యక్షుడిగా కిశోర్ కుమార్



**ములుగు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** టీఎన్జీవోస్ ములుగు జిల్లా కార్యదర్శి పోలు రాజు ఆధ్వర్యంలో గోవి ందరావుపేట యూనిట్ ఎన్నిక గురువారం నిర్వహించడం జరిగింది. అధ్యక్షుడిగా పాయం కిశోర్ కుమార్, కార్య దర్శిగా పిట్టల రవి, కోశాధికారిగా ఎంబూరి వెంకట్ రావు, వైస్ ప్రసిడెంట్ ఎస్. రాజేందర్, ఏజెంట్ సెక్రటరీ జి. శిరీషా, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. రాహుల్, పబ్లిసిటీ సెక్రటరీ సుధాకర్, ఈసీ సభ్యులు ఎండీ. అజిత్, ఉద్యోగస్తులను యూనిట్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ అసోసియన్ అధ్యక్షుడు రాజేశ్వర్ రావు, కోశాధికారి భూక్య లాలు నాయక్, ములుగు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం. చైతన్య, ప్రదీప్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. కాగా ఎన్నికల అధికారిగా భూక్య లాలు నాయక్ వ్యవహరించారు.

## ములుగు వార్త



# ములుగు జిల్లాలో ప్రారంభమైన ధాన్యం కొనుగోళ్లు

**ఇప్పటి వరకు 67 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం, 1315 టన్నుల కొనుగోళ్లు**
**1 లక్షా టన్నుల ధాన్యం కొనుగోళ్ల టార్గెట్**
**ఏ గ్రేడు రూ.2203లు, బి గ్రేడు రూ.2183లు**



**ములుగు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** ధాన్యాగారంగా వెలుగొందుతున్న ములుగు జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు ఇటీవల ప్రారంభమయ్యాయి. కొద్ది రోజుల క్రితం వచ్చిన మిచౌంగ్ తుఫాను కారణంగా వరి కోతలు వెనుకబడటం, కోసిన రైతులు ధాన్యం తడిసిపోతుందనే ఆందోళనతో ఎంతో శ్రమకోర్చి కాపాడుకున్నారు. ఈ సంవత్సరం ఒక లక్షా టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రధాన జలాశయాలైన రామప్ప, లక్నవరం, మల్లూరు ప్రాజెక్టుతో పాటు వందల సంఖ్యలో కుంటలు చెరువులు ఉండటంతో రైతులు అధిక మొత్తంలో వరి ధాన్యం పండిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. కొనుగోలు చేసిన ధాన్యం తడువకుండా ఉండేందుకు సెంటర్ ఇంచార్జీలకు టార్పలిన్ కవర్‌లు అందజేశారు. ములుగు జిల్లా పరిధిలో మొత్తం 159 ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేటాయించగా గురువారం నాటికి 67 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ప్రారంభమైన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిబంధనల మేరకు తయారైన ధాన్యంను వ ్యవసాయాధికారుల పర్యవేక్షణలో ధృవీకరించి సెంటర్ నిర్వాహకులు కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటి వరకు సుమారు 1500 టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేశారు. వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు కావాలి ్సన గన్నీ బ్యాగులను సివిల్ సప్లై అధికారులు ఆయా కేంద్రాలకు సరఫరా చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలకు వరి కోతలు ఆలస్యమైనందున, కోసిన వరి ధాన్యం తేమ శాతం తగ్గే వరకు రైతులు ఆరబెట్టడంలో ఆలస్యం జరుగుతుంది. దీనితో ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లు నిదానంగా జరుగుతున్నాయి.

# మంత్రి సీతక్కను కలిసిన బీసీ సెల్

**జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్**



**ములుగు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ ములుగు అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిచిన సీతక్క పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించినందున ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రేస్ జిల్లా నాయకులు రియాజ్ మీర్జా తో పాటు పలువురు కాంగ్రేస్ నాయకులు హైదరాబాద్‌లో ఆమెను కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు సీతక్కకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు కాంగ్రేస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆ గ్రామాల్లో సమస్యలపై నిర్లక్ష్యమెందుకో..?

**-కార్యదర్శికి కామారం హరితహారం చెట్లపై పట్టింపేలేదు -వార్డులోని రోడ్లపై పిచ్చిమొక్కలు చెత్తాచెదారం పడుతున్న వైనం -బయ్యక్కపేటలో హరితహారం చెట్లకు రక్షణ లేదు -ప్రజా సమస్యలను గాలికి వదిలిన అధికారులు**



మేడారం, ప్రభాతవార్త :

గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పట్టించుకోవాల్సి న ఇద్దరు కార్యదర్శులు నిర్లక్ష్యం చూపుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కామారంలో గల వీధి రోడ్ల వెంబడి చెత్తా చెదారం పిచ్చి మొక్కలు మొలిచి ఉన్నాయి. ప్రత్యేక జీపీగా గత ప్రభుత్వం కామారం గ్రామాన్ని నిలిపింది. తాడ్వాయి గ్రామ పంచాయతీకి సమీపంలో ఉన్న కామారం గ్రామపంచాయతీ పనులపై కార్యదర్శికి పట్టింపేలేదంటున్నారు. ఈ విషయాన్ని కార్యదర్శికి చెపితే ఈ చెవితో వినడం .. ఆ చెవితో వదిలివేయడం చేస్తున్నారు. గ్రామస్తులు ఏదైనా విషయాన్ని చెప్పినట్లు అయితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా గ్రామపంచాయతీలో ఏనాడు నిలకడగా ఉన్న దాఖలాలు లేవంటున్నారు. వార్డు సభ్యులు కానీ, మహిళలు కానీ చెప్పిన సమస్యలను పట్టించుకోరని అంటున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం నుండి ప్రదాన రోడ్డు వెంబడి తాడ్వాయి రోడ్డు చేతి పంపుల నుండి ప్రకృతి వనం దాక హరితహారం చెట్లకు నీళ్ళ పట్టడం మొక్కల రక్షణకు ట్రీ గార్డులు పోయినా పట్టించుకోవడం లేదని చెపుతున్నారు. అదేవిధంగా కామారం వెళ్ళే క్రాస్‌రోడ్డు నుండి పెట్రోల్ బంక్ దాకా గల రోడ్డుకు ఇరువైపులా చెత్తా చెదారం, వ్యర్థ పదార్థాలు ఉన్నాయి. వాటిని తొలగించడం లేదంటున్నారు. అదే విధంగా మారుమూల గ్రామమైన బయ్యక్క పేటలో నెలకొన్న సమస్యలపై పట్టింపులేదంటున్నారు. గ్రామస్తులు ఏదైనా సమస్యలు చెపితే చెవికి ఎక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యదర్శికి ముక్కుమీద కోసం ఉంటుందని, గ్రామస్తుల పైకి ఆగ్రహంగా మాటాడుతుంటుందని తెలుపుతున్నారు. ఇలాగైతే ఏ సమస్యలు ఆమెకు చెప్పరని, అదేవిధంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా వచ్చి అలా వెళ్తుందని చెప్తున్నారు. ఏనాడు కూడా పారిశుద్ధ్య పనులు చేయించలేదు. గ్రామసభలో సమస్యలు చర్చించిన దాఖలాలే లేవంటున్నారు.

# వన దేవతలకు మొక్కులు చెల్లించిన కాంగ్రెస్ నాయకులు



ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికలలో ములుగు ఎమ్మెల్యే సీతక్క భారీ మెజార్టీతో గెలుపొంది పంచాయతీరాజ్ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా పదవి దక్కడంతో ఏటూరునాగారం కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇర్స వడ్ల వెంకన్న, గుడ్ల దేవేందర్, చిటమట రఘు, ఖలీల్ ఖాన్, ఎండి.సులేమాన్, పోలబోయిన గోపాల్, నరసింహారావు, లాలయ్య, రాముడు, శ్రీను, గౌస్, అక్షిత్, నవీన్, లక్కీ, సాయి, నాయకులు, కార్యకర్తలు మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతలకు గిరిజన సాంప్రదాయ బద్ధంగా మొక్కులు చెల్లించారు. ముందుగా గిరిజన సాంప్రదాయబద్ధంగా డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. వన దేవతలకు పసుపు కుంకుమ బంగారం, మేకపోతులతో మొక్కులు చెల్లించారు. అనంతరం కార్యకర్తలు, నాయకులు ఆత్మీయులు సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. మన ఆడబిడ్డ సీతక్కను ఓడించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో కుట్రలు పన్నింది. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, ఎమ్మెల్సీలు, ఇన్చార్జులు ములుగులో తిష్ట వేసి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినప్పటికీ ప్రజా నాయకురాలు నిత్యం ప్రజల సేవకు అంకితమై, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న సీతక్కను ప్రజలు ఆదరించి అక్కున చేర్చుకుని, బీఆర్ఎస్ నాయకులకు తగిన గుణపాఠం చెప్పి ములుగు జిల్లాలో అత్యధిక మెజారిటీతో గెలిపించుకున్న ప్రజలందరికీ వారు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ములుగు జిల్లాలో అభివృద్ధి చేసి జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. మునుముందు మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటు



వెంకటాపురం(నూగూరు), ప్రభాతవార్త :

వెంకటాపురం మండలం పరిధిలోని వర్తకులు, వ్యాపారస్తులు, ముఖ్యమైన నేతల సహకారంతో మొత్తం రూ.13లక్షలతో వెంకటాపురం మండలంలోని వెంకటాపురం గ్రామంలో, ఆలుబాకలో నేరాలను నిరోధిండానికి, నిత్యం నేరస్తులపై మరియు వారి ఏరియాపై నిఘా ఉంచడానికి వెంకటాపురం పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో 70 సీసీ కెమెరాలను, 4 ఏఎన్‌పీఆర్ కెమెరాలను గురువారం ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాలను నూతన గెస్ట్ నందు ములుగు జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం, ఓఎస్‌డీ అశోక్‌కుమార్, ఏఎస్పీ ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్, వెంకటాపురం సీఐ కుమార్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఎస్సై అశోక్, ఎస్సై కే.తిరుపతిరావు, వాజేడు ఎస్సై వెంకటేశ్వరరావు, వెంకటాపురం పోలీసు స్టేషన్ సిబ్బంది, ఆలుబాక సీఆర్‌పీఎఫ్ సిబ్బంది హాజరయ్యారు. ఇట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వెంకటాపురం పోలీసు తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రోడ్డు మధ్యలో ఏర్పడిన గొయ్యి

**-అధికారులు, ప్రజాప్రతినిదులు పట్టించుకునేనా?**



కన్నాయిగూడెం ప్రభాతవార్త:

మండలంలోని సింగారం గ్రామ సమీపంలో గల బ్రిడ్జ్‌పైన ప్రధాన రహదారి మధ్యలో పెద్ద గొయ్యి ఏర్పడింది. దీనితో వాహనదారులకు, ప్రయాణికులకు ప్రమాదం జరిగే అవకాశం లేక పోలేదు. రహదారి మధ్యలో ఏర్పడిన గొయ్యిని వెంటనే పూడ్చాలని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే మండలాన్ని అధికారులు, ప్రజాప్రతినిధుల పట్టించుకునే పరిస్థితులు కనిపించడం లేదని, ఈ గొయ్యి పూడ్చడంలో నిర్లక్ష్యం వహిస్తే సమించేది లేదని, మండల ప్రజలు మండిపడుతున్నారు.

## మంత్రి సీతక్క కార్యాలయంలో పూజలు హాజరైన అభిమానులు, అధికారులు



ములుగు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలో ములుగు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన డా. దనసరి అనసూయ సీతక్క రేవంత్ రెడ్డి క్యాబినేట్‌లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మ ంత్ర పదవి చేపట్టిన సందర్భంగా గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో సీతక్క పాల్గొన్నారు. మంత్రి సీతక్కకు కేటాయించిన కార్యాలయంలో ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన అయ్యగార్లతో పూజలు నిర్వహించారు. ములుగు జిల్లా నుండి కాంగ్రేస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు. ఉన్నతాధికారులు, అభిమానులు ఆమెకు పుష్ప గుచ్ఛం అందించి, పూల దండలు, శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## మంత్రి సీతక్కను కలిసిన గుమ్మడి సీతక్కతోనే జిల్లా అభివృద్ధి సాధ్యం



మంగపేట డిశంబర్14, ప్రభాతవార్త

నూతన సచివాలయ చాంబర్‌లో పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి ఆర్ బ్ల్యూఎస్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను ములుగు కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ నాయకులు కలిసి శాలువా, బొకేతో సన్మానించారు. ఈసందర్భంగా గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ ప్రజల మనిషి సీతక్క ములుగులో ఎమ్మెల్యేగా గెలిచి గురువారం మంత్రిగా భాధ్యతలు చేపట్టడంతో ములుగు నియోజక వర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, సీతక్క వల్లె ములుగు జిల్లా అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే 6గ్యారంటీల పైనే మొదటి సంతకం చేసి రెండు హామీలను అమలు చేశారని సోమయ్య అన్నారు. ఆయన వెంట మంగపేట మండల అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, ముల్లూరు మాజీ చైర్మెన్ చిట్యాల పురుషోత్తమ్, జిల్లా కార్యదర్శి ఆకు పవన్, కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు గూడబోయిన సురేష్, యూత్ జిల్లా నాయకులు నూకల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్వాలా యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం హాజరైన ఎస్ఐ రవికుమార్



మంగపేట డిశంబర్14, ప్రభాతవార్త

మంగపేట అంబేధ్కర్ భవన్‌లో జ్వాలా యూత్,ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తధాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంగపేట ఎస్ఐ రవి కుమార్ హాజరయ్యారు. ఇటువంటి కార్యక్రమాలు చేయడం ద్వారా ఇతరుల్లో తాము కూడా ముందుకు రావడానికి ఆలోచన వస్తుందని ఇటువంటి కార్యక్రమాల్లో యువత ముందు ఉండాలని ఎస్ఐ కోరారు. ఏటూర్‌నాగారం ప్రభుత్వ వైద్యశాలలో రక్తం దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈవిషయాన్ని గమనించి జ్వాలా యూత్ సభ్యులు స్పందించి 25మంది స్వచ్ఛంధంగా వచ్చి రక్తాన్ని దానం చేశారు. ఈకార్యక్రమంలో జ్వాలా యూత్, ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్, ఉపాధ్యక్షులు పుల్లంశెట్టి అజయ్, ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్, బండపెల్లి రవి, ఆత్మకూరి సతీష్, గౌరవ సలహాదారులు కళ్ళెబోయిన సురేష్, చాద మల్లయ్య, రవి, ఎండీ గఫార్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**-ఆటో డ్రైవర్స్ యూనియన్ మండల అధ్యక్షులు దుర్గారావు**



కన్నాయిగూడెం ప్రభాతవార్త:

మండలంలోని ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని కన్నాయిగూడెం మండల ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు జాడి దుర్గారావు అన్నారు. మండలంలో ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న మాకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం వల్ల ఆటోలో ప్రయాణికులు ఎవరు ప్రయాణించడం లేదని అన్నారు. దీంతో ఆటో డ్రైవర్స్ జీవనం స్తంభించి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. కాబట్టి ఆటో డ్రైవర్స్ పరిస్థితులను గమనించి ములుగు ఎమ్మెల్యే సీతక్క చొరవ తీసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆటో డ్రైవర్లలకు జీవన భృతి కల్పించి ఆదుకోవాలని అన్నారు.

# వాసెక్టామి శస్త్ర చికిత్సపక్షోత్సవాలను విజయవంతం చేయాలి

మహబూబాబాద్,డిసెంబర్14,(ప్రభాతవార్త)

జిల్లాలో ఈ నెల 11 నుండి24వరకు వైద్యశాఖ ఆధ్వర్యంలో వాసెక్టమీ శస్త్ర చికిత్సల పక్షోత్స వాలు జరుగుతున్నాయని వాటిని విజయవంతం చేయాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి అంబరీశ అన్నారు. గురువారం జిల్లా వైద్యశాఖ కార్యాల యంలో వాసెక్టమీ పక్షోత్సవాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా మెటర్నల్ చైల్డ్ హెల్త్ప్రోగ్రాం అధికారి డాక్టర్ బిందుశ్రీతో కలసి మాట్లాడుతూ కుటుంబ నియంత్రణలో పురు షులు భాగస్వామ్యం కావాలని అప్పుడే తల్లిబిడ్డల ఆరోగ్యం సురక్షితమన్నారు. నోస్కాల్



పెల్ వేసెక్టమీ ఆపరేషన్ పురుషులకు చేసే అతి సులువైన కోతకొట్టు లేని చిన్న ఆపరేషన్ అని, ప్రత్యేక వైద్యులచే ఆపరేషన్ చేయించబడునని ప్రజలందరికి పక్షోత్స వాల గురించి అవగాహన కల్పించాలని వైద్యాధికారులకు, సూపర్వైజర్ స్టాఫ్కి సూచించారు. ప్రత్యేకమైన వైద్యశిబిరాలు మహబూబాబాద్లో ఈ నెల 21న, గూడూరులో 22న, అర్బన్ప్రైమరి హెల్త్సెంటర్ మానుకోటలో 23న శస్త్రచికిత్సలు చేయడం జరుగుతుందని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్ఓ డాక్టర్ మురళీధర్, ప్రోగ్రామ్ ఆఫీసర్ సుధీర్రెడ్డి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, సబ్యూనిట్ఆఫీసర్ శ్రీనివాస్, మంగమ్మ, కెవి రాజు, మహేందర్రెడ్డి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటిలో ముసలం

**- చైర్మన్పై అవిశ్వాసం..?**
**- పదవికోసమా... పైసల కోసమా..?**

నర్సంపేట, డిసెంబర్ 14, (ప్రభాతవార్త)

నర్సంపేట మున్సిపాలిటిలో చైర్ పర్సన్పై అవి శ్వాసం పెట్టాలనే యోచనలో మెజార్టీ సభ్యులు ఉన్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ చైర్మన్ను మార్చాలనే ఉద్దేశంతో టిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు ఇటీవల రహస్య సమా వేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా కౌన్సిలర్లలో ఎవరైనా ఒకరు పదవి దక్కించు కోవాలనే ప్రయత్నంతో చేస్తున్నారా..? లేదా ప్రస్తుతం ఉన్న చైర్ పర్సన్ నుండి డబ్బులు ఆశిస్తు న్నారనా సందేహం పట్టణ ప్రజల్లో కలుగు తోంది. 24మంది కౌన్సిలర్లు మున్సి పాలిటీలో ఉండగా వీరిలో 18మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు కాగా ఆరుగురు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు 2018లో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడంతో చైర్మన్గా గుంటి రజిని కిషన్ను ఎన్నుకోగా వైస్ చైర్మన్గా ఇనుగాల వెంకటరెడ్డిని ఎన్నుకున్నారు. అప్పటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి సహాయ సహకారాలతో బిఆర్ఎస్ ప్రభుత్వం నుంచి అధిక నిధులు రప్పించి పట్టణాభివృద్ధి కోసం పాటుపడుతూ వచ్చారు. కాగా గత కొంత కాలం నుంచి కౌన్సిలర్లు చైర్మ న్పై అసంతృప్తితో తిరుగు బాటు చేస్తున్నారు. ఒకానొక సందర్భంలో ఎమ్మె ల్యే సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసిన క్రమంలో కొంత మంది కౌన్సిలర్లు బాహ టంగా అభివృద్ధిపై విమర్శలు చేశారు. ఆరు నెలల క్రితం చైర్మన్పై అవిశ్వాసం పెట్టాలని కొంత మంది అసంతృప్తితో ఉండగా వారిని మచ్చిక చేసుకునేందుకు చైర్మన్ వైజాగ్ టూర్కు తీసుకు పోగా వారు తమ ఆలోచనను విర మించు కున్నారు. ఇలా విమర్శలతో పాలన కొనసా గుతూనే ఉంటుంది. కౌన్సిలర్కు ఎవరికి ఇష్టం వచ్చిన రీతిలో వారు ప్రవర్తించడం వల్ల పట్టణ ప్రజల్లో కౌన్సిలర్లపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఇంతలో శాసన సభ ఎన్నికలకు నోటిఫికేషన్ రావడంతో అందరు కలిసికట్టుగా పనిచేసి పెద్ది సుదర్శన్రెడ్డిని రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రయ త్నాలు చేశారు. పట్టణంలో కొంత మంది కౌన్సి లర్లు ప్రవ ర్తించిన తీరు పట్ల పట్టణ ప్రజలు అసం తృప్తిని వ్యక్తం చేశారు. కౌన్సిలర్ల తీరుతో బిఆర్ఎస్ పార్టీకి నష్టం కలుగుతుందనే ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. ఎన్నికల్లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి ఓటమికి



పట్టణ ఓట్లే ప్రధాన కారణంగా నిలిచాయి. ఓటమిపై అందరిలో చర్చ జరిగినప్పటికి పెద్ది సుదర్శన్రెడ్డి ఓటమికి చైర్మన్ గుంటి రజిని కిషన్ను బాధ్యునిగా చేస్తూ అవిశ్వాసం పెట్టాలనే ఉద్దేశంతో కౌన్సిలర్లు అందరు ఒక్కటైనట్లు తెలుస్తోంది. ఇందుకోసం పట్టణంలో ఒక ముఖ్య నేత ఇంట్లో మూడు రోజుల క్రితం రహస్య సమావేశం ఏర్పాటు చేసి పెద్ది ఓటమిని నైతిక బాధ్యత వహిస్తూ చైర్మన్ రాజీనామా చేయాలని కోరినట్లు తెలిసింది. పెద్ది ఓటమికి ఒక చైర్మన్ కారణమా లేక కౌన్సిలర్లు అందరు కారణమా అనే చర్చ కూడా జరిగినట్లు తెలిసింది. తిరుగుబావుటా ఎగురవేసిన కౌన్సిలర్లు తమ నాయకుడు పెద్ది మాటకు కట్టుబడి ఉంటారా...? లేద అవిశ్వా సానికే మొగ్గుచూతారా అనే సందిగ్ధం నెలకొంది. ఏదేమైనా గత రెండు రోజుల నుండి నర్సంపేటలో ఈవిషయమై హాట్ టాపిక్గా మారి చర్చ కొనసాగుతోంది.

# నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

మహబూబాబాద్,డిసెంబర్14,(ప్రభాతవార్త)

కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని తక్షణం కొనుగోలు చేసి రవాణా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణపై సంబందిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండాలని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు వచ్చే విధంగా టోకెన్లు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం నాణ్యత కొరకు ప్యాడిక్లీనర్లు ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలను సాధ్యమైనంత వరకు ఎత్తుగా ఉన్న ప్రదేశాలలో ఏర్పాటు చేయించాలని అదేవిధంగా వర్షాలకు తడవకుండా టార్పలిన్లు ఉంచు కోవాల న్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించాలని రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని పూర్తిసమాచారంతో ట్యాబ్లెట్ నమోదు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎట్టిపరిస్థితుల్లో నిలువ చేయరాదని అదేరోజు రవాణ చేపట్టాలని మిల్లర్లకు ముందుగా సమా చారం అందించా లన్నారు. గన్నిబ్యాగ్స్ కొరత లేకుండా చూడా లని, రైతులకు త్రాగునీరు సౌకర్యాలు ఏర్పాటు చేయా లన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య, సివిల్సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి, పౌర సరఫరాల శాఖ అధికారి రవీందర్, సహకారశాఖ అధికారి ఖుర్షిద్ తదితరులు పాల్గొన్నారు.

# తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య ప్రైమరీ కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలి

**ములుగు జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని**

వెంకటాపూర్, డిసెంబర్ 14, (ప్రభాతవార్త) :

విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించుటకు గాను ప్రైమరీ, ఉన్నత పాఠశాలల్లో తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట, పాలంపేట గ్రామాలలోని జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిష్టర్లు, తొలిమెట్టు, ఎఫ్ఏ, ఎస్ఏ పరీక్షల ఫలితాల రిజిష్టర్లను పరిశీలించారు. అలాగే ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించి, తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఆయా పాఠశాలల్లోని



విద్యార్థులను వివిధ సబ్జెక్టుల్లో చదివించి వారి సామర్థ్యాల సాధనను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ జి. పాణిని మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు తొలిమెట్టు బేస్డు బోధన చేయాలని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠ్య పుస్తకం, వర్క్ బుక్ను అను సంధానిస్తూ బోధన చేయాలని సూచించారు. బోధన చేసే సమయంలో ఉపాధ్యాయుడు టిఎల్ఎం తయారు చేసుకొని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని అన్నారు. ఆయా పాఠ్యాం శాలలో ఉన్న సామా ర్థ్యాల ఆధారంగా బోధన జరిపి వాటి సాధన దిశలో ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ తెలిపారు.

## సర్పంచ్ పదవి కోసం
# ఆశావాహుల సర్వేలు..!

నడికూడ,ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికల సందడి ముగిసాక గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలపై చర్చ మొదలైంది.రానున్న సర్పంచ్ ఎన్నికలపై గ్రామాలలో ఇప్పటినుండే ఆశావాహులు సర్వేలు చేసుకుంటున్నారు.సర్పంచ్గా పోటీ చేయాలనుకునే వారు ఆరాటపడుతూ గ్రామంలో వారిపై ప్రజల స్పందన తెలుసుకునే పనిలో ఉన్నారు.సర్పంచ్ పదవి కోసం గ్రామాలలో ఇప్పటి నుండే నాయకులు ప్రజలతో మమేకమవుతూ ప్రజలను దగ్గర చేసుకుంటున్నారు.గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల పోటీలో నిలబడే ఆశావాహుల సంఖ్య కూడా ఎక్కువగానే ఉండడం ప్రజల్లో కూడా సర్పంచ్ ఎన్నికలపై చర్చ మొదలైంది.గ్రామాల్లో నలుగురు కలిసిన చోట ఈ సారి సర్పంచ్గా ఎవరు పోటీ చేస్తారు...ఎవరు గెలుస్తారు...అనేదే చర్చ సాగుతుంది.అయితే పరకాలలో ప్రజలు మార్పు కోరుకొని కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి గెలవడం గ్రామాల్లో కూడా మార్పు కనవడవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.సర్పంచ్గా పోటీ చేయాలనుకునే ఆశావాహుల్లో కొందరి నాయకులపై గత ప్రభుత్వ పథకాల పంపిణీలో ప్రజల్లో వారికి ఉన్న వ్యతిరేకత? గ్రామ ప్రజలు వారికి ఎలాంటి తీర్పునిస్తారనే అంతర్మదనంలో ఉన్నట్లుగా తెలుస్తుంది. స్తానిక సంస్థల ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తారా లేక పొడిగిస్తారా అని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.సోషల్ మీడియాలో ఫిబ్రవరిలో ఎన్నికలు జరగవచ్చనే ప్రచారం జరుగుతుండడం ఆశావాహుల్లో ఉత్కంఠ నెలకొంది.

# పలువురు మంత్రులను కలసిన ఎంఎల్ఏ గండ్ర సత్తన్న

భూపాలపల్లి, డిసెంబర్14, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం పలువురు మంత్రులు భాధ్యతలు చేపట్టగా భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సచివాలయంలో గురువారం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు, పంచాయతీరాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలను మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. ఎంఎల్ఏ వెంట డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్రెడ్డి, నాయకులు గాదర్ల అశోక్, ఇస్లావత్ దేవన్, పిప్పాల రాజేందర్, మాచర్ల సంతోష్ తదితరులు ఉన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన కొత్తగూడ ఎంపీటీసీ

కొత్తగూడ డిసెంబర్ 14 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన దనసరి అనసూయ (సీతక్క)ను కొత్తగూడ 1వ ఎంపీటీసీ సాలుకి సురేష్ గురువారం సచివాల యంలో కలిసి శుభా కాంక్షలు తెలియజేశారు. మండ లంలో ఉన్న ప్రజ సమస్యల గురించి వివరించగా మంత్రి స్పందించి నియోజక వర్గ స్థాయిలో అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగు తుందని మంత్రి తెలియజేయడం జరిగిందని తెలిపారు.



## ఆల్ఇండియా గ్రామీణ తపాల ఉద్యోగుల సమ్మె

ప్రభాతవార్త- సుబేదారి:

హనుమకొండ అదాలత్ సెంటర్లోని జిల్లా పరిషత్ ఆవరణంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం ఆధ్వ ర్యంలో దేశవ్యాప్త నిరవధిక సమ్మెలో పాల్గొ న్నారు. ఈ సమ్మెలో కార్మికులు తమకు సీనియార్టీ ప్రకారం ఇంక్రి మెంట్లను ఇవ్వాలని అదేవిధంగా గ్రూ ఇన్సూరెన్స్ను 5లక్షలకు పెంచాలని నిత్యవసర వస్తువులు పెరగడంతో గ్రామీణ ప్రాంతాల్లో తపాలా ఉద్యోగులకు జీతాలు సరిపోవడం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు



# అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేయండి

### జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా
### అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలన

ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్

గ్రేటర్ వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిడబ్ల్యు ఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన గ్రేటర్ వరంగల్ పరిధిలోని పలు పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో పాటు వేగవంతంగా పనులను పూర్తి చేయడానికి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన భద్రకాళి చెరువుపై స్మార్ట్ సిటీ పథకం కింద రూ.70 కోట్ల వ్యయంతో చేపడుతున్న బండ్ సుందరీకరణ పనుల పురోగతి పరిశీలించి పాత్‌వే, సైకిల్ ట్రాక్, గజిబో గ్రీనరి తదితర పనులను వచ్చే జనవరి చివరి నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పోతన రోడ్డు అజార హస్పిటల్



వద్ద నిర్మిస్తున్న డ్రైన్ పనులను కమిషనర్ పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. నయిమ్ నగర్ ప్రధాన రహదారిపై నిర్మించనున్న కల్వర్టు నిర్మాణాన్ని నేషనల్ హైవే అధికారులు సమన్వయంతో చేపట్టేలా చర్యలు తీసుకో వాలన్నారు. జవహర్ నగర్ బ్రిడ్జి పనుల పురోగతిని కూడా కమిషనర్ పరిశీలించి పనుల్లో వేగం పెంచాలన్నారు. హన్మ కొండలో రూ.9కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ పరిశీలించారు. ఇప్పటి వరకు 50 శాతం పూర్తయ్యాయని మిగతా



పనులు పూర్తి చేయాలన్నారు. ఖాజీపేట, ఎన్ఐటి జంక్షన్‌లను కమిషనర్ పరిశీలించి జంక్షన్ విస్తరణకు వెంటనే చర్యలు చేపట్టాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, హెచ్ఓ రమేష్, స్మార్ట్ సిటీ పిఎంసి ఆనంద్ ఒలేటి, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, సంజయ్ కుమార్, డిఇలు రవికుమార్, సంతోష్‌బాబు, ఎఇలు కార్తిక్ రెడ్డి, హరికుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో మొక్కుల పండుగ ..!

### కిక్కిరిసిన భక్తులతో గద్దెలపై పూజలు
### -సమీపిస్తున్న సమ్మక్క, సారలమ్మ పండుగ
### -అధికారులకు సమస్యలపై పట్టింపేలేదు
### -ఈ సారైన ముందస్తుగా పనులు జరిగేనా ?
### -వారంలో జాతరపై సమీక్షకు అధికారులు సన్నద్ధమయ్యేనా ?

మేడారం, ప్రభాతవార్త :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మేడారంలో మొక్కుల పండుగ మందకోడిగా జరుగుతుంది. తెలంగాణ ప్రాంతంలోని జిల్లాలే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు వాహనాలలో తరలి వస్తున్నారు. గద్దెలపైనే కాకుండా గద్దెల చుట్టుపక్కల ప్రాంతం అంతా పొరుగు రాష్ట్రాల భక్తులతో నిండిపోతుంది. గద్దెల చుట్టుపక్కల గల చెట్ల కింద తెలంగాణ ప్రాంత జిల్లాల వాసులు విడిది చేస్తున్నారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన విడిది గృహాల్లో పొరుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు ఉంటున్నారు. మొక్కుల అనంతరం వంట వార్పు చేసుకుని మూడు రోజుల పాటు



జాతర పరిసరాలన్ని పర్యటించి చిలకలగుట్ట, జంపన్నవాగు, ఇంగ్లీష్ మీడియం వెనుక వైపు గల కంకవనం గుట్ట ప్రాముఖ్యత గలవి. వాటి విశిష్టతను ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, మహా రాష్ట్రలకు చెందిన భక్తులు తెలుసు కుంటున్నారు. జాతర ప్రాంతం పొరుగు రాష్ట్రాలకు చెందిన భక్తులే నిండి ఉంటున్నారు. గతంలో కాకుండా ఫిబ్ర వరిలో జరిగే జాతరకు ముందస్తు గానే మొక్కుల పండుగ జరుగుతుంది. భక్తుల రాకతో గద్దెలంతా ప్రతి రోజు నిండుతుంది. గద్దెల ప్రాంతం నుండి ఐటిడిఏ క్యాంపు ఆఫీసు వరకు రోడ్లన్ని జనంతో నిండి పోతున్నాయి. మహాజాతర సమీపిస్తుండడంతో దూర ప్రాంతాలకు చెందిన వాళ్ళు కూడా



మేడారంలో తిష్ట వేస్తున్నారు. ఇదిలా ఉండగా అధికారులకు జాతరకు వచ్చే భక్తులకు కావాల్సిన సౌకర్యాలను ఇప్పటి వరకు కూడా పట్టింపేలేకుండా పోయిందని ఆరోపణలు వస్తున్నాయి. భక్తులు విడిది చేసిన చోట వ్యర్థ పదార్థాలను పడవేస్తున్నారు. పారిశుద్ధ్యం లోపించడంతో ఇబ్బందులు పడుతున్నారు. పారిశుద్ధ్య అధికారులు అప్రమత్తంగా ఉండాలని పలు దఫాలుగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సారైనా పనులు చేపడితే ముందస్తుగా జరిగేనా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. వారం రోజుల్లోగా ఆయా శాఖల అధికారులు జాతరపై సమీక్ష నిర్వహించేందుకు ప్రతిపాదనలతో సమీక్షకు రావాలని మంత్రి సీతక్క ఆదేశించిన విషయం తెలిసిందే. ఇప్పటికైనా అధికారులు వచ్చేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## గుత్తికోయ గుంపు ప్రజల వద్దకు జిల్లా కలెక్టర్

ములుగు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామకిష్టాపూర్ గ్రామానికి దగ్గర అడవిలో ఉన్న గుత్తికోయ గుంపు ప్రజల వద్దకు ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం వెళ్లి వారి జీవన స్థితి గతులను పరిశీలించారు. వారికి ఉండే సదుపాయాలు, త్రాగునీరు, ఆరోగ్యం పరిస్థితులపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉండే బాలింతలకు వారి పిల్లలకు ఐసిడిఎస్ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వారికి అందే పౌష్టికాహారం గురింఇ, వైద్య సహాయం గురించి వివరాలను సేకరించారు. అన్ని సౌకర్యాలు ఉన్న గ్రామానికి వచ్చి నివాసం ఉండొచ్చుకదాని అడిగినప్పటికీ వారు అడవిలో ఉండటానికి ఇష్టపడుతున్న తెలిపారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని డిడబ్ల్యుఓ ఇ. ప్రేమలతను ఆదేశించారు. గుత్తికోయ గుంపులో నర్సింగ్ డిగ్రీ పూర్తి చేసిన ఇద్దరు యువతులు ఉన్నారని తెలుసుకున్న కలెక్టర్ విద్య, వైద్య సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె వెంట వెంకటాపూర్ తహసీల్దార్, ఐసిడిఎస్ సూపర్ వైజర్, అంగన్ వాడీ టీచర్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.






## కార్మికుల పక్షాన నిలబడ్డ టీబీజీకేఎస్‌ను గెలిపించాలి

భూపాలపల్లి, డిసెంబర్14, ప్రభాతవార్త



నిరంతరం కార్మికుల పక్షాన నిలబడే టీబీజీకేఎస్‌ను సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాలని భూపాలపల్లి మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 8వ గని ఆవరణలో గురువారం కార్మికులను కలసి బాణం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ కేసిఆర్ నాయకత్వంలో సింగరేణి కార్మికులకు అనేక హక్కులను కల్పించటం జరిగిందని, ఎన్నో ఏళ్ల నుండి పెండింగ్‌లో ఉన్న వారసత్వ ఉద్యోగాలను కేసిఆర్ కల్పించటం ద్వారా సింగరేణిలో 15వేల మందికి ఉద్యోగాలు రావటం జరిగిందిన, భూపాలపల్లి ఏరియాలో 1000 క్వార్టర్స్ కట్టించి ఇవ్వటం జరిగిందని వెల్లడించారు. లాభాల వాటాను 16 నుండి 32 శాతంకు పెంచి ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వంకు దక్కుతుందని, ఎటువంటి సమ్మెలకు తావులేకుండా అనేక హక్కులను కల్పించటం జరిగిందని పేర్కొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీచేసిన డీసీపీ సీతారాం

రఘునాథపల్లి, డిసెంబరు 14 ప్రభాతవార్త :



రఘునాథపల్లి మండల పోలీస్‌స్టేషన్‌ను గురువారం సాయంత్రం వెస్ట్‌జోన్ డీసీపీ పి.సీతారాం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా డీసీపీ స్టేషన్‌లోని రికార్డులను, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు స్థానిక ఎస్ఐ రఘుపతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీసీపీ సీతారాం మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులను పరిశీలించి ప్రజలకు న్యాయం చేసి ప్రజలకు పోలీసు వ్యవస్థపూ పూర్తి నమ్మకం కలిగించేలా చేయాలని డీసీపీ తెలిపారు. ఈ తనిఖీల్లో స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ శ్రీనివాసరావు, జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది శ్రీనివాస్, నర్సయ్య, వేణు, నవీన్, కవిత పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నాయకులు

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండల కేంద్రంలోని 4వ వార్డు మెంబర్ తాళ్ళ రవి కూతురు అంజలి నూతన వస్త్ర ఫల పుష్పాలంకణ కార్యక్రమానికి గ్రామ కాంగ్రేస్ నాయకులు ఏండిగ రాజేశ్వర్‌రావు హాజ రయి చిన్నారిని ఆశీర్వ దించారు. వీరితో పాటు ఆరె సంఘం మండల అద్యక్షుడు లోకటి నగేష్ ఉన్నారు.

జనగామ వార్త

# జిల్లాకేంద్రంలో కోతుల హల్ చల్..!

-భయాందోళనలో ప్రజలు

జనగామ టౌన్, డిసెంబరు 14 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలో కోతుల బెడద రోజురోజుకు పెరిగిపోతుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పట్టణంలోని వీధులలో కోతులు గుంపులు గుంపులుగా వస్తుండడంతో కాలనీవాసులు బెంబేలెత్తిపోతున్నారు. కోతుల బెడదతో ఒంటరిగా బయటకు వెళ్లాలంటే మహిళలు, పిల్లలు జంకుతున్నారు. ఇండ్లలోని ప్రజలు ఏకొద్దిగా ఏమరుపాటుగా ఉన్నా నేరుగా ఇంట్లోకి ప్రవేశించి నిత్యావసర సరుకులు, వండిన వంటపదార్థాలు పట్టుకొని పోవడం పరిపాటిగా జరుగుతుందని, వాటిని అడ్డుకునే ప్రయత్నం ఏంచేసినా మూకుమ్మడిగా దాడులకు దిగుతుండడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. రోడ్లపై నడుచుకుంటు వెళ్లేవారి



వద్ద ఏవైనా సరుకులు కానీ, తినుబండారాలు ఉంటే వారిపై దాడిచేయడం జరుగుతుందని ప్రజలు వెల్లడిస్తున్నారు. కోతులు వస్తున్నాయంటేనే ఇండ్లలోని మహిళలు, పిల్లలు తలుపులు గడియపెట్టుకుని బిక్కుబిక్కుమనుకుంటు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకుని పట్టణంలో పెరిగిపోతున్న కోతుల బెడద నుంచి తమను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## వల్మిడిలోని సీతారామచంద్రస్వామి ఆలయానికి వేలంద్వారా రూ.6.40లక్షల ఆదాయం

పాలకుర్తి, డిసెంబరు 14 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలం వల్మిడి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో 2023-24సంవత్సరం కొబ్బరికాయలు, పూజాద్రవ్యములు, లడ్డు, పులిహోర ప్రసాదం అమ్ముకొను హక్కు బహిరంగ వేలం పాట ద్వారా రూ.6.40లక్షల ఆదాయం దేవాలయానికి వచ్చినట్లు ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న తెలిపారు. వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామ ఆలయంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. కొబ్బరికాయలు, పూజాద్రవములు అమ్ముకునే వేలం పాట ద్వారా రూ.3.11లక్షలు, లడ్డు, పులిహోర ప్రసాదం అమ్ముకునేందుకు గాను వేలం ద్వారా రూ.3.29లక్షలు హెచ్చుపాట పాడి వల్మిడి గ్రామానికి చెందిన తాళ్ల సోమనారాయణ హక్కులు దక్కించుకున్నారు. కొబ్బరిముక్కలు పోగుచేసుకునేహక్కు, క్యాంటిన్ నడుపుకునేందుకు ఎవరూ షెడ్యూల్ కొనుగోలు చేయకపోవడంతో వాయిదా వేసినటునట్లు ఈవో తెలిపారు. ఈకార్యక్రమంలో దేవాదాయశాఖ భువనగిరి డివిజన్ ఇన్స్పెక్టర్ బి.సుమతి, కొడ్వటూరు దేవాలయ ఈవో వంశీ, గ్రామసర్పంచ్ కత్తిసైదులు, అర్చకులు, పాటదారులు, ఆలయ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీచేసిన మానిటరింగ్ అధికారి

రఘునాథపల్లి, డిసెంబరు 14 ప్రభాతవార్త :



మండలంలోని ఎర్రగడ్డతండాలోని పాఠశాలను జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్(ఏఎంఓ) శ్రీనివాస్ గురువారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయుల బోధనాతీరు విద్యార్థుల చదువుపై ఆరాతీసి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆన్లైన్లో అమలయ్యే (ఎస్ఆర్ఎస్) విద్యార్థుల ఆన్లైన్ హాజరు పరీక్ష పత్రాల సరళి, అభ్యాస దీపిక, వర్క్‌బుక్స్, మధ్యాహ్నాం భోజనం పనితీరుపై ఆరాతీసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాల నుంచి 19సంవత్సరాలు ఉన్న బడీ ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఆయన సూచించారు. అదేవిధంగా పాఠశాలకు సక్రమంగా హాజరుకాని విద్యార్థులను గుర్తించి వారిని బడిలో చేరినపంచాలన్నారు.

## స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి, డిసెంబరు 14 ప్రభాతవార్త :



పాలకుర్తి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఎన్నుకున్నందున గురువారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.

## గెలుపు లక్ష్యంగా పనిచేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు

కొడకండ్ల, డిసెంబరు 14 ప్రభాతవార్త :



మండలంలోని లక్ష్మక్కపల్లి, పెద్దబావితండా గ్రామపంచాయతీలలో నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల జాన్సీరెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండలపార్టీ అధ్యక్షుడు సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి గెలుపు లక్ష్యంగా కష్టపడి పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియచేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో పనిచేసి అందరిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టన అధ్యక్షులు రవీందర్, మైనార్టీ సెల్ అబ్దుల్లా, గ్రామపార్టీ అధ్యక్షులు భిక్షం, జంపాల శ్రీను, రవీందర్, రమేష్, భిక్షపతి, కృష్ణ, అంజయ్య, భిక్షపతి, నాగరాజు, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి

దేవరుప్పుల, డిసెంబరు 14 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామానికిచెందిన బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ నాయకుడు వంగాల చిరంజీవి దశదిన కర్మకు మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అన్నివిధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశ్, జిల్లా నాయకుడు పల్లా సుందర్‌రాంరెడ్డి, సర్పంచ్ బజ్జూరి అశోక్, నాయకులు చింతరవి, కృష్ణమూర్తి, నర్సింములు, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబానికి అండగా కోడూరు శివకుమార్

బచ్చన్నపేట, డిసెంబరు 14 ప్రభాతవార్త :



మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన చెక్క హన్మయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు కోడూరు శివకుమార్ బుధవారం పరామర్శించి వారి కుటుంబానికి అండగా నిలిచి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు గాను రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్‌సంఘం నాయకులు యాట రామచంద్రయ్య, నాగపురి భిక్షపతి, తేలుశ్రీనివాస్, పిట్టల ఇస్తారి, కుర్రాం వెంకటయ్య, చెక్క కనకయ్య, యాట సాయిలు, కొంక కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్లకు ప్రత్యామ్నాయం కల్పించాలి

- ఆటో డ్రైవర్ల నిరసన

జనగామ టౌన్, డిసెంబరు 14 ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల లక్షలాదిమంది ఆటోడ్రైవర్లు రోడ్డున పడ్డారని అందుకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆటోడ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షులు జేరిపోతుల కుమార్ డిమాండ్‌చేశారు. జనగామ జిల్లాకేంద్రంలో ఆటోడ్రైవర్ల సంఘం జనగామ మండల అధ్యక్షులు ఎన్.నరసింహ ఆధ్వర్యంలో గురువారం పెద్దఎత్తున ఆటోడ్రైవర్లు జనగామ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తావద్ద నిరసన వ్యక్తంచేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు జేరిపోతుల కుమార్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి ఆటో, జీపు, టాటాఏసీ ఇతర వాహనాల డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల లక్షలాదిమంది ఆటోడ్రైవర్లు వీధినపడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. ఫైనాన్స్‌ల ద్వారా తీసుకున్న వాహనాలకు నెలనెలా బిల్లులు ఎలా చెల్లించుకోవాలని వారు ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ఉచిత ప్రయాణ సౌకర్యంతో తాము రోడ్డున పడ్డామని, ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా ఆటోడ్రైవర్లకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈసందర్భంగా వారు డిమాండ్‌చేశారు. నిరసన కార్యక్రమంలో ఆటో, టాటాఏసీ, జీపు ఇతర వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.

# స్వేచ్ఛశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం




నర్సంపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త
పట్టణంలోని ఎంయూపీఎస్ బొందబడి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శాంతికుమార్ అధ్యక్షతన స్వేచ్ఛశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 75వ ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో పాల్గొనిన సంస్థ అధ్యక్షురాలు మైస వసంత మాట్లాడుతూ ఒక మనిషి హుందాగా గౌరవప్రదంగా ఆర్థికంగా సామాజికంగా కుల, మత, జాతి లింగ భేదాలకు అతీతంగా అద్భుతంగా తన జీవితాన్ని కొనసాగించడమే మానవ హక్కు అని అన్నారు. 1948 డిసెంబర్ 10కి పూర్వం ప్రపంచంలో స్వేచ్ఛ స్వతంత్రాలు లేక జీవించే హక్కు లేక వెట్టి చాకిరితో బానిసల్లగా స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లేక జీవచ్ఛవాలుగా భయంతో బతికే వాళ్లు. డిసెంబర్ 10 ఐక్యరాజ్యసమితిలో మానవ హక్కులను ఏర్పరిచి తర్వాత ప్రతి మనిషికి నిర్భంగా బతికే రోజులు వచ్చాయి. మానవ హక్కులతో మానవుడు ఉండగా నిర్భంగా బ్రతుకుతున్నాడు. తర్వాత భారత రాజ్యాంగం ద్వారా అన్ని రకాల హక్కులను పొందగలిగాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ సంస్థ అధ్యక్షులు గిరగాని సుదర్శన్‌గౌడ్, స్వయంకృషి సంస్థ అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకర్, ఛాయా సంస్థ అధ్యక్షులు కోట దేవిడ్, ఉపాధ్యాయులు కూచన శ్రీనివాస్, శ్యామ్‌కుమారస్వామి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నర్సంపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త
నర్సంపేట మున్సిపాలిటీ 19వ వార్డుకు చెందిన కీ.శే కొలువుల రాంబాబు కొంతకాలంగా అనారోగ్యంతో ఉండి గురువారం మృతిచెందనగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్, నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కలపల్లి రవీందర్‌రావు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్లు పుల్లూరి రవి, మేరుగు సాంబయ్య, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, అధికార ప్రతినిధి గంటి ప్రకాష్, పట్టణ ఉపాధ్యక్షులు వంబి వంశీ, కొలువుల వెంకటేశ్వర్లు, దూడల సాంబయ్య, కార్యదర్శులు మోటం రవికుమార్, చిప్ప నాగ, గొర్రె రవీన్, 5వ డివిజన్ అధ్యక్షులు పొన్నం నర్సింహారెడ్డి, 8వ డివిజన్ అధ్యక్షుడు గిరగాని రమేష్, 14వ డివిజన్ అధ్యక్షుడు డిష్‌బాబా, 23వ డివిజన్ అధ్యక్షుడు పెద్దపల్లి శ్రీనివాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మూడవ రోజుకు చేరిన తపాలా జిడియస్ ఉద్యోగుల నిరవధిక సమ్మె



నర్సంపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త
నర్సంపేట పోస్ట్ ఆఫీసులో తపాలా జిడియస్ ఉద్యోగుల నిరవధికసమ్మె 3వ రోజుకు చేరింది. ఈ సమ్మెను ఉద్దేశించి ఏఐజీడీఎస్‌యూ యూనియన్ మాజీ అధ్యక్షుడు ఎండీ పాబుద్దిన్ మాట్లాడుతూ మా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పట్ల కేంద్రం మొండి వైఖరి ప్రదర్శిస్తుందని, జిడియస్‌లకు సివిల్ సర్వంట్ హోదా కల్పించాలని, పెన్షన్ అమలు చేయాలని, కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం కల్పించాలని, గ్రాట్యూటి 5లక్షలకు పెంచాలని, సీనియర్స్‌కి ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని ఇన్సెంటివ్ పద్ధతి రద్దుచేయాలని టార్గెట్ రూపంలో వేదింపులు ఆపాలని, 8గంటల పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో పోస్టల్ జిడియస్ ఉద్యోగు అశోక్, శ్రీనివాస్, కృష్ణమూర్తి, యాదగిరి, రాజశేఖర్, రత్నాకర్, సతీష్, చంద్ర, కల్పన, అనూష, అఫ్రోజ్, పవన్, కృష్ణ, కిషోర్ ప్రభాస్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



నెక్కొండ, డిసెంబర్ 14, ప్రభాతవార్త
నెక్కొండ పట్టణ కేంద్రంలో రామాలయం బీసీ కాలనీకి చెందిన మహ్మద్ అమీనోద్దీన్ భార్య మైరున్‌బీ అనారోగ్యంతో మృతిచెందగా సర్పంచ్ యమున రంజిత్‌రెడ్డి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, ప్రభాకర్‌రావు, కాలనీవాసులు, ప్రకాష్, రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో ఘనంగా వికలాంగుల దినోత్సవం



నెక్కొండ, డిసెంబర్ 14, ప్రభాతవార్త
అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో వికలాంగుల సమస్య మండల అధ్యక్షురాలు పొన్నాల విజయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఏపీయం శ్రీనివాస్ విశిష్ట అతిథులుగా జిల్లా శ్రీనిధి రిజినల్ సైదిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు వివిధ రంగాల్లో ఆత్మస్థైర్యంతో ముందుకు నడవాలని ఏపీయం వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, పదాల శ్రీలత, కొత్వల రమాదేవి, జిల్లా రజిత, అనంతల వీరేష్, గారే శ్యాంప్రసాద్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఏసీపీని పరామర్శించిన తక్కళ్లపెల్లి రవీందర్‌రావు



నర్సంపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త
నర్సంపేట ఏసీపీ పుప్పాల తిరుమల్ తండ్రి కీ.శే.పుప్పాల నారాయణ అనారోగ్యంతో మరణించగా వారిని స్వగృహానికి వెళ్లి ఏసిపి తిరుమల్‌ని వారి కుటుంబ సభ్యులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బల రమణారెడ్డి, మహేశ్వరం సర్పంచ్ మాడుగుల నిరంజన్‌రెడ్డి, నాయకులు వడాల శ్రీనివాస్‌రెడ్డి, పరిటాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ శ్రీనివాస్



చెన్నారావుపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త
చెన్నారావుపేట నూతన ఎస్ఐగా ఐ శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన తోట మహేందర్ వరంగల్ పోలీస్ కమీషనరేట్‌కు బదిలీ అయ్యారు. అతని స్థానంలో ఏఆర్.ఎస్ఐ శ్రీనివాస్, నియామకం కావడంతో విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టారు. అలాగే పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అలాగే నూతన ఎస్ఐ శ్రీనివాస్ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి శాంతి భద్రతలు నియంత్రణ వంటి పలు విషయాలపైన సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

## నల్ల రిబ్బన్లు ధరించి జిడిఎస్ ఉద్యోగుల నిరసన

కొత్తగూడ డిసెంబర్ 14 ప్రభాతవార్త
గ్రామీణ తపాల ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి మూడోవ రోజుకు చేరింది. ఈమేరకు కొత్తగూడ సబ్‌పోస్టాఫీస్ పరిధిలోని కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన జిడిఎస్ ఉద్యోగులు గురువారం తమ నోటికి నల్ల రిబ్బన్లు ధరించి మౌన వ్రతంతో నిరసన వ్యక్తం చేసారు. కొత్తగూడ సబ్ పోస్టాఫీస్ వద్ద ఏర్పాటు చేసిన సమ్మెశిబిరంలో కొనసాగుతున్న సమ్మెను ఉద్దేశించి జిడిఎస్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి మండలాల అధ్యక్షుడు దుర్గం శిరీష్‌కుమార్ మాట్లాడుతూ జిడిఎస్ ఉద్యోగులు 4 గంటల సమయం పేరుతో రోజులో 8 నుండి 10 గంటల విధులు నిర్వహించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిడిఎస్ ఉద్యోగుల కుటుంబాలకు వైద్య సౌకర్యం కల్పించాలని, సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, రవికుమార్, నర్సింహారావు, రామక్క, చంద్రశేఖర్, స్రవంతి, లక్ష్మణ్, శిరీష ,స్వాతి, భవాని, సునీలు, రహిమ, సుదర్శన్, రాహుల్, సాయిచరణ్, ప్రభాస్ తపాల ఉద్యోగులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మంత్రి శ్రీధర్‌బాబును కలసిన ఎంఎల్ఏ గండ్ర సత్తన్న



**భూపాలపల్లి, డిసెంబర్14, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును గురువారం భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రిగా పదవి భాద్యతలు చేపట్టిన శ్రీధర్‌బాబుకు పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్ఏ వెంట డీసీసీ అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, కాంగ్రేస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ పిప్పాల రాజేందర్, బి మదుకర్‌రెడ్డి, పసునూటి రాజేందర్ తదితరులు ఉన్నారు.

## మృత కుటుంబానికి పరామర్శ



**భూపాలపల్లి, డిసెంబర్14, ప్రభాతవార్త**
భూపాలపల్లి నియోజక వర్గ యూత్ కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి అప్పాల శ్రీనివాస్ భార్య రజిత అనారోగ్య కారణాలతో మృతి చెందగా గురువారం యూత్ కాంగ్రేస్ జిల్లా అద్యక్షుడు బండ శ్రీకాంత్ పాణి పరామర్శించారు. మృత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యంను అందజేసి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాద్యక్షుడు నగునూరి రజనీకాంత్, ఉడుత మహేందర్, ఉప్పుగల్ల కిషోర్‌రెడ్డి, బెంబడి సురేష్, ప్రవీణ్, విజయ్, బామండ్లపల్లి అశోక్, కసాని రాజు తదితరులు పాల్గోన్నారు.

## సీఐటీయుకు ఒక్క అవకాశం కల్పించాలి



**భూపాలపల్లి, డిసెంబర్14, ప్రభాతవార్త**
ఈనెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సీఐటియుని గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి బి మధు కార్మికులను కోరారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని, వర్క్‌షాప్‌లో గురువారం గేట్ మీటింగ్ బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య అద్యక్షతన నిర్వహించగా బి మధు ప్రసంగించారు. సీఐటియును ఆదరించి గెలిపిస్తే సింగరేణి కార్మికుల స్వంత ఇంటి కలను నెరవేర్చుతామని, పెర్క్‌పై ఇన్‌కంటాక్స్ రద్దు చేయిస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాల భర్తీ విషయంలో అవినీతి రాజ్యమేలిందని, ఈ అవినీతి వలన సింగరేణి కార్మిక కుటుంబాలు ఆవేదనకు గురయ్యారని అన్నారు. కోలిండియా మాదిరిగా కార్మికులకు వేతనాలు అందటం లేదని, నిజమైన పాలన జరగాలంటే సింగరేణిలో ఈనెల 27న జరిగే ఎన్నికల్లో ఉదయించే సూర్యుడు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, నాయకులు తోగరి శ్రీనివాస్, పుప్పాల శ్రీకాంత్, ఆనంగి సురేష్, ఆకుదారి రమేష్, గడప శేఖర్, గుడెల్లి శ్రీకాంత్, నాగమల్లు తదితరులు పాల్గోన్నారు.

# సింగరేణిని రక్షించుకుందాం....

### సింగరేణి మనుడ సాధించాలంటే బీఎంఎస్‌ను గెలిపించాలి



**భూపాలపల్లి, డిసెంబర్14, ప్రభాతవార్త**
సింగరేణి సంస్థను రక్షించుకోవాలంటే వచ్చే గుర్తింపు సంఘం ఎన్నికల్లో బిఎంఎస్‌ను గెలిపించాలని ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ కోరారు. గురువారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6, కేఎల్‌పిలలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. 2014లో సింగరేణి మిగులు నిధులు 3500 కోట్లు ఉండగా నేడు సింగరేణి బ్యాంకుల్లో తీసుకున్న అప్పులు 10800 కోట్లు, సింగరేణికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు 26700 కోట్లు ఉందని, తెలంగాణ సాధించుకొని కేసిఆర్ సింగరేణిని నిండా ముంచారని ఆరోపించారు. 2014 నుండి 2023 వరకు ప్రగతి భవన్‌కు పిలిచి సింగరేణి కార్మికులకు ఉద్యోగ అవకాశాలు పెంచే నూతన గనులను చేపడతామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. సింగరేణిలో నడుస్తున్న అండర్‌గ్రౌండ్ గనులను కేసిఆర్ ప్రభుత్వం ప్రవేట్ పరం చేస్తుంటే నోరు మెదపని టీబీజీకేఎస్, ఏఐటియుసిలు ఇప్పుడు ఏ విధంగా కార్మికుల ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. సింగరేణిలో బిఎంఎస్ అధికారంలోకి రాగానే సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి చేసే ప్రవేట్ విధానంను పూర్తిగా రద్దు చేస్తుందని, కార్మికుల ఉద్యోగ భద్రతను కల్పిస్తామని, ఈ ఎన్నికల్లో కాగడా గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గుర్తింపు సంఘంగా అధికారంలోకి రాగానే ఇన్‌కంటాక్స్ రియంబర్స్‌మెంట్ అమలు చేస్తామని, స్వంత ఇంటి స్థలం, రిటైర్ట్ కార్మికులకు అధికారులతో సమానంగా 25 లక్షల సీపీఆర్ఎంఎస్ స్కీం అమలు చేస్తామని, నూతన బొగ్గు బ్లాకులను తీసుకువస్తామని, సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా చేస్తామని, కాంట్రాక్ట్ కార్మికులకు కోలిండియా మాదిరిగా వేతనాలను చెల్లిస్తామన్నారు. కార్మికుల మారుపేర్ల సమస్యను పరిష్కరిస్తామని, ప్రభుత్వం బకాయి పడిన వేల కోట్లను వసూలు చేస్తామని, మెడికల్ బోర్డు అవినీతి కుంబకోణంను పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, డిస్మిస్ అయిన కార్మికులకు షరతులు లేకుండా తిరిగి విదులకు తీసుకునే విధంగా యాజమాన్యంను ఒప్పిస్తామని, బొగ్గు ఆధారిత పరిశ్రమల స్థాపన చేస్తామని అప్పాని శ్రీనివాస్ పేర్కోన్నారు. ఈ గేట్ మీటింగ్‌కు కేటికే 6వ గనిలో ఫిట్ సెక్రటరి కెక్కెర్ల కార్తీక్, కేఎల్‌పిలో ఫిట్ సెక్రటరీ యూసుఫ్ అద్యక్షత వహించగా నాయకులు సుజేందర్, రేనుకుంట్ల మల్లేష్, బత్తుల స్వామి, పాండ్రాల మల్లేష్, పునిత్, తాండ్ర మొగిలి, భాస్కర్, రాసకట్ల నర్సింగరావు, ఈర్ల సదానందం, అటుకుల రాజిరెడ్డి, శ్రీనివాస్, కొత్తూరి మల్లేష్, సమ్మయ్య, అల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**భూపాలపల్లి, డిసెంబర్14, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డెమొక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల 1వ తారీఖున ఉపాద్యాయులకు వేతనాలను అందజేయాలని, జీవో నెంబర్ 317 ద్వారా వేర్వేరు జిల్లాలకు బదిలీ అయిన ఉపాద్యాయుల సమస్యలను పరిష్కరించాలని, ప్రస్తుతం సబ్జెక్ట్ టీచర్లు లేని పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను నియమించి, వెంటనే డీఎస్సీ ద్వారా రెగ్యూలర్ టీచర్ల నియామకం చేపట్టాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న మెడికల్, పీఆర్సీ, డీఎ ఏరియర్స్ చెల్లించాలని, పిఆర్‌సి కమిటీతో పిట్మెంట్ నిర్ణయించి వెంటనే అమలు చేయాలన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి సీపీఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని కోరుతున్నందున అమలు చేయాలని కోరారు. ఈ కార్యవర్గ సమావేశంకు జిల్లా అద్యక్షులు రమణారెడ్డి అద్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి తిరుపతి, నాయకులు శ్రీనివాసరెడ్డి, సమ్మయ్య, తిరుపతిరెడ్డి, వీరేశం, వీరన్న, గోవర్ధన్, విజయ్, రాంబాబు, సారంగపాణి, సిరాజుద్దీన్, శ్రీనివాసరావు, సంపత్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, బిక్షపతి పాల్గోన్నారు.




# ప్రవేటీకరణతో సింగరేణికి ప్రమాదం



ప్రశ్నించే గొంతుక ఏఐటియుసి సంఘం

**భూపాలపల్లి, డిసెంబర్14, ప్రభాతవార్త**
ప్రవేటీకరణతో సింగరేణికి ప్రమాదకరమని, నూతన గనులను చేపట్టకపోతే సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02లో గురువారం ఫిట్ సెక్రటరీ కరీముల్లా అద్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించగా రమేష్ మాట్లాడారు. సింగరేణి గుర్తింపు సంఘంగా కొనసాగిన టీబీజీకేఎస్ కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని, కేవలం పైరవీ సంఘంగా మారిందని, యాజమాన్యంకు అనుకూల సంఘంగా వ్యవహరించిందని అన్నారు. ఇప్పటి వరకు సింగరేణిలో లాభాల వాటా, బోనస్ వంటి అనేక హక్కులను కాపాడిన ఘనత ఏఐటియుసి మాత్రమే దక్కుతుందని అన్నారు. టీబీజీకేఎస్ కనీసం స్ట్రక్చర్ వంటి సమావేశాలను సైతం నిర్వహించలేకపోయిందని, ఏనాడు కార్మికుల సమస్యలను పట్టించుకున్న పాపానా పోలేదన్నారు. నిరంతరం కార్మికుల పక్షాన నిలిచింది కేవలం ఎర్రజండా సంఘం మాత్రమే అని గుర్తు చేశారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఏఐటియుసిని గెలిపిస్తే కార్మికుల సమస్యలను పరిష్కరించుటకు ముందుంటామని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాతంగి రాంచందర్, గంగసారపు శ్రీనివాస్, తోట రాంచందర్, నూకల చంద్రమౌళి, పి శ్రీనివాస్, పి నారాయణ, అల్లి చేరాలు, పర్వతాలు, రవీందర్, రమేష్, రాజేంద్రప్రసాద్, సారయ్య, తోడేటి రవీందర్ తదితరులు పాల్గోన్నారు.

## మృత కుటుంబానికి ఆర్థిక సహాయం

**భూపాలపల్లిరూరల్, డిసెంబర్14, ప్రభాతవార్త**
నేతకాని కులస్తులకు ఏ ఆపద వచ్చినా అండగా నిలుస్తామని తెలంగాణ నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర అద్యక్షుడు జనగాం సురేష్, యూత్ అద్యక్షులు గజ్జేరాజ్‌కుమార్ తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన జాడీ లక్ష్మినారాయణ కుటుంబాన్ని గురువారం పరామర్శించి 50 కిలోల బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం అశోక్, కావేరి, అర్జున్, దుర్గం రాజసమ్మయ్య, గణేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.



# అన్నిరంగాల్లో మహిళలు ముందుండాలి




**మరిపెడ,డిసెంబర్14,ప్రభాతవార్త**
పురుషులతో సమానంగా స్త్రీలు అన్నిరంగాల్లో ముందుండాలని మరిపెడ సిడిపివో శిరీష అన్నారు. గురువారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో జెడ్పిహెచ్‌స్ పాఠశాలలో విద్యార్థినిలకు మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావోపై పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల హక్కుల గురించి బాలికలు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలికలు వారికి ఉన్న హక్కులను సద్వినియోగం చేసుకోవాలని, అమ్మాయిలను అబ్బాయిలతో సమానంగా చూడాలని అన్నారు. పిల్లలు పోషకాహారం తీసుకొని భవిష్యత్తులో గొప్పగా ఎదగాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రత గురించి, బాల్యవివాహాల గురించి పిల్లల అక్రమ రవాణా గురించి తెలియజేయడం జరిగిందన్నారు. హెల్ప్‌లైన్ నెంబర్లు 1098,181,100, 1930గురించి అవగాహన కల్పించాలమన్నారు. విద్యార్థులకు స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రోగాంలో భాగంగా వారికి బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా, లైంగిక వేదింపులమీద వ్యాసరచన నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాత్కాలిక ప్రధాన ఉపాధ్యాయుడు నాగరాజు, ఇతర ఉపాధ్యాయునిలు, ఎసిడిపివో రాజ్యలక్ష్మి, సూపర్‌వైజర్ శ్రీలత, మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ అరుణ, సంధ్యారాణి, రాకేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేట వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీలెక్కింపు

**గార్ల, డిసెంబర్14 ప్రభాతవార్త:**
ఏడుకొండల వేంకటేశ్వరస్వామి స్వయాన వేటమార్గాన వచ్చి మండల పరిధి మర్రిగూడెం గ్రామం సమీపాన వెలసిన భూదేవి, శ్రీదేవి సమేత వేట వేంకటేశ్వర స్వామివారికి భక్తులు హుండీలో సమర్పించుకున్న కానుకలను గురువారం ఆలయంలో శ్రీమాకుల దేవాలయ ఈఓ కె. వేనుగోపాల్ పర్యవేక్షణలో సిబ్బంది ఆలయ హుండీలను లెక్కించారు. ఈసందర్భంగా జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ కార్యనిర్వహణ అధికారిణి నందన ం కవిత మాట్లాడుతు భక్తులు హుండిలో స్వామివారికి సమర్పించున్న కానుకలు మొత్తం 1,23,686 రూపాయలు ఆదాయంగా వచ్చినట్లు తెలిపారు. ఈహుండీ పైకమును దేవస్థానం ఖాతాలో జమచేయడం జరుగుతుందని పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బాణోత్ అమర్ చంద్, మర్రిగూడెం పంచాయితీ సర్పంచ్ భూక్యబుజ్జి రాములు, ఆలయ అర్చకులు సిబ్బంది, గ్రామస్తులు, తదితరులున్నారు.



## మూడవ రోజుకు చేరుకున్న తపాల ఉద్యోగుల నిరవధిక సమ్మె




**గార్ల, డిసెంబర్14 ప్రభాతవార్త:**
తపాలశాఖ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తపాల ఉద్యోగులు తపాఖాల కార్యాలయ ఆవరణంలో చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం మూడవ రోజుకు చేరుకుంది. తపాలశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు చంద్రశేఖర్, ప్రవీణ్ కేంద్రప్రభుత్వాన్ని కోరారు. నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ బ్యాంకు సేవక్స్, ఆల్‌ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక పోస్టల్ కార్యాలయం ఆవరణంలో తపాల ఉద్యోగలు చేపట్టిన నిరవధిక సమ్మె శిభిరాన్ని గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్రనాయకులు బండి జయరాజ్, పట్టాభి రామయ్య,లు సందర్శించి సంఘీబావం తెలిపారు. వీరిఇతో పాటు న్యూడెమక్రసి మండల కార్యదర్శి జిసక్రు, సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,లు సంఘీభావం తెలిపి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి మాట్లాడారు. ఈసందర్భంగా సంఘం రాష్ట్రనాయకులు మాట్లాడుతు పోస్టల్ ఉద్యోగుల పనివేళలు 8గంటలగా నిర్ణయించి, పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేశారు. టిఆర్సిఏ రేషనల్ ఫిక్సేషన్ సహ కమలేష్‌చంద్ర కమిటి సిఫారస్‌లను వెంటనే అమలు చేయాలన్నారు. డిపార్టుమెంటు సిబ్బందితో సమానంగా జిడిఎస్ లకు గ్రాట్యూవిటి పెంచాలని, పేయిడ్‌లీవ్స్ 180రోజలకు దాచుకొని నగదుగా మార్చుకొనే సౌకర్యం కల్పించాలన్నారు.. జీడిఎస్ కుటుంబ సభ్యులకు వైద్యసౌకర్యం కల్పించాలని, ఐసిటి డివైజ్‌లను ఉపసంహరించి ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్స్, బ్రాడ్‌బాండ్ నెట్‌వర్క్‌లు బ్రాంచి పోస్టాఫీసులకు కల్పించాలన్నారు. 12, 24, 36, సంవత్సరాలు పూర్తిచేసిన వారికి ఆర్థిక ఉన్నతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు మౌలాలి, మహ్మద్ వెంకటేశ్వర్లు, రియాజ్, రామకృష్ణ, జిడిఎస్‌లు జమీలా, అనూష్, అరుణ్, చంద్రశేఖర్, ప్రవీణ్‌కుమార్, తదితరులున్నారు.

## కోట్లు ఎగ్గొట్టే ప్రయత్నంలో బీఆర్ఎస్ నాయకులు

### మండల మహిళా కాంగ్రెస్

**భీమదేవరపల్లి,డిశంబర్ 14, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వ బకాయిలను ఎగ్గొట్టే ప్రయత్నంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారని మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప ధ్వజమెత్తారు. గురువారం రోజున మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వరూప విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తెలంగాణ ఆస్తులను వాడుకొని కోట్ల రూపాయల అధ్యయనం ప్రభుత్వానికి ఉన్న బకాయిలను ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీలను, హామీలను కచ్చితంగా అమలు చేస్తారని అన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణ బస్సు సౌకర్యం కల్పించడం, ఉచిత 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం అమల్లోకి రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకురాలు కులకుంట అమల, కవంపల్లి స్వర్ణలత, తిరుమల గీకురు సరోజన, బొడ్డు లక్ష్మి, బత్తిని యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



## నేడే కొత్తకొండ జాతర వేలం పాటలు

**భీమదేవరపల్లి డిశంబర్ 14, ప్రభాతవార్త:**
తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవస్థానం జాతర దుకాణాల వేలం పాటలు నిర్వహిస్తున్నామని ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. గురు వారం రోజున ఈఓ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. సంక్రాంతి పర్వదినాన జరిగే జాతర దుకాణాల వేలంపాటలు శుక్రవారం ఉదయం 10 గంటలకు కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు 1,50,000 డిపాజిట్, పుట్నాలు పేలాల అమ్ముకునే హక్కు 10వేల డిపాజిట్, పార్కింగ్ నడుపుకునే హక్కు 3వేలు డిపాజిట్ చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనాలని, అదేవిధంగా షాపింగ్ కాంప్లెక్ ముందలి రెండు షాపులకు 50వేలు డిపాజిట్ చెల్లించి, బహిరంగ వేలంలో పాల్గొనాలని అన్నారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## 20న మండల సర్వసభ్య సమావేశం

**మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్14,ప్రభాతవార్త**
మహబూబాబాద్ మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 20న ఉదయం 11గంటలకు నిర్వహించనున్నట్లు మండలపరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకేంద్రంలోని ఆర్డివో కార్యాలయం వద్ద ఉన్న ఎంపిడివో కార్యాలయంలో ఈ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నందున అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## మానుకోటలో ఐడిబిఐ నూతన శాఖ ప్రారంభం



**మహబూబాబాద్,డిసెంబర్14,ప్రభాతవార్త**
మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని పత్తిపాక రోడ్డులో గురువారం నూతన ఐడిబిఐ బ్యాంకు శాఖ కార్యాలయాన్ని జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్ ప్రారంభించారు. అనంతరం వేదపండితుల మద్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐడిబిఐ బ్యాంకు 102వ శాఖను మహబూబాబాద్‌లో ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు, వ్యాపారస్థులు, పారిశ్రామికవేత్తలు బ్యాంకులో నూతన ఖాతాలు ఓపెన్ చేసుకోవచ్చని బ్యాంకు పరిధిలో తక్కువ వడ్డితో రుణసదుపాయం, వ్యవసాయ రుణం, గృహలోను, కారులోన్స్, లాకర్స్ సదుపాయం, బంగారు ఆభరణాలపై రుణం తదితర అన్నిసౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత వాసులు బ్యాంకు సేవలు వినియోగించుకొని బలోపేతానికి కృషి చేయాలని వారు కోరారు. ప్రజలు ఆదరిస్తేనే బ్యాంకు అభివృద్ధిపతంలో నడుస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో అలివేలు, బ్యాంకు రాష్ట్ర ఇంచార్జ్, బ్యాంక్ మేనేజర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జడ్పిటిసి, సొసైటి చైర్మన్

**గార్ల, డిసెంబర్14 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌరసంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని గార్ల మండల జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రేస్ పార్టి జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పిదప రాష్ట్రరెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార,పౌరసంబందాల శాఖ మంత్రిగా సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమంలో వారు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యతో కలిసి మంత్రి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాలు అందించి పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టి నాయకులు, మాజీసర్పంచ్ జాటోత్ రమేష్, బీరవెల్లి సంజీవరెడ్డి, బుడాన్, మండల నాయకులు, తదితరులున్నారు.



# నేను ఎటువైపు ఉన్నా గెలుపుకోసం కృషిచేస్తాను



నెల్లికుదురు,డిసెంబర్ 14, ప్రభాతవార్త

నేను ఏ పార్టీవైపు ఉన్నా,అ పార్టీగెలుపు లక్ష్యంగా నిస్వార్ధంగా పనిచేసి గెలిపించుకోవడం నా విధానమని తొర్రూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్,మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు జిలుకర యాలాద్రీ తెలిపారు.గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ..... తాను తెలంగాణ ఆవిర్భావం కోసం నాటి నుండి తెలంగాణ ఉద్యమంలో పనిచేశా మన్నారు. గతంలో దుగ్యాల శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు టిఅర్ఎస్ ప్రభావం లేకున్నా ఆయన గెలుపుకోసం కృషి చేసి గెలిపించుకున్నామన్నారు .అదేవిదంగా మానుకోట ఎమ్మెల్యేగా శంకర్నాయక్ గెలుపుకోసం కృషిచేసి గెలిపించుకున్నామన్నారు. నేడు కాంగ్రేస్ పార్టీ అభ్యర్ది డాక్టర్ మురళినాయక్ విజయంకోసం కృషిచేసి గెలిపించుకున్నామన్నారు. అంటే తాను నిస్వార్ధంగా తనను నమ్మినవారికోసం కష్టంచి గెలిపించుకునే స్వభా వం తనదన్నారు. కాంగ్రేస్ పార్టీ గెలుపుతో ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి నేతృత్వం లో ప్రజలకు మేలు జరుగుతు ందని బావిస్తున్నామని తెలిపారు.

# తొర్రూరు వార్త

## మాల బిడ్డలకు ఆదర్శం అద్దెంకి దయాకర్

నెల్లికుదురు,డిసెంబర్ 14, ప్రభాతవార్త



మాల బిడ్డలకు ఆదర్శం జాతీయ మాలమహానాడు అధ్యక్షులు అద్దెంకి దయాకర్ అని రాష్ట్ర మాలమహానాడు పోలీట్‌బ్యూరో చైర్మెన్ అశోద బాస్కర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గురువారం హైద్రాబాద్‌లోని ఆయన స్వగృహాంలో జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో అద్దెంకి దయాకర్‌ను మర్యాధ పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాన్ని అందచేసి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు.అద్దెంకి దయాకర్ ఎమ్మెల్యేగా పోటీచేయడానికి సిద్దం ఐనప్పటికి కాంగ్రేస్ పార్టీ అధిష్టానం అదేశాల మేరకు తలొగ్గి అదిష్టానం సూచించిన అభ్యర్ది గెలుపుకోసం కృషి చేసి,గెలిపించుకున్న మహా నాయకుడు అద్దెంకి దయాకర్ అన్నారు.రాబోవు రోజుల్లో అద్దెంకి దయాకర్‌కు సముచిత స్ధానం దక్కాలని మాలమహానాడు పక్షాన కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్,తొర్రూరు డివిజన్ అధ్యక్షులు గోడిషాల నవీన్,రాకేష్,అద్దెంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## కొత్తప్రభుత్వంలోనైనా మండలానికి మోక్షం కలిగేనా..!

ఇనుగుర్తి,డిసెంబర్ 14, ప్రభాతవార్త



అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఇనుగుర్తి మండలంలో ప్రభుత్వం కార్యాలయాలకు ప్రారంభాలు మాత్రమే చేశారని,నిర్మాణాలు చేయక గాలికొదిలేసిన మండలంలో అభివృద్దికి కొత్తప్రభుత్వంలోనైనా మండలానికి మోక్షం కలిగేనా..! అని మండల ప్రజలు కోరుకుంటున్నారు. గత ఎమ్మెల్యే,ప్రస్తుత ఎంపిలు అభివృద్ధి చేస్తామన్నారు తప్పా,అభివృద్ది మాత్రం చేయలేదని పలువురు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా కొత్త ప్రభుత్వంలో నూతన మండలంగా ఏర్పడ్డ ఇనుగుర్తి మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పక్క భవనాలు నిర్మించాలని మండల వాసులు కోరుకుంటున్నారు.

## ఘనంగా లక్ష్మి సరస్వతీ పూజ

తొర్రూరు,డిసెంబర్ 14,ప్రభాతవార్త



మండలంలోని కొమ్మనపల్లి తండా ప్రాథమిక పాఠశాలలో గురువారం అక్షర జా క్షనం కోసం లక్ష్మి సరస్వతి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయి పెల్లి యాకయ్య తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ కలిసి గాయత్రి మంత్రం ను జపిస్తూ సరస్వతిని పూజించారు.అనంతరం విద్యార్థులు గరువులచే ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా ప్యాకయ్య మాట్లాడుతూ చీకటి అనే అంధకారాన్ని దీపము తన వెలుగు ద్వారా పార ద్రోలినట్లు అజ్ఞానం అనే చీకటిని అక్షరం అనే జ్ఞానం ద్వారా పారద్రోలి సమాజంలో వెలుగు నింపవచ్చని అన్నారు.ఈ అక్షర యజ్ఞనంలో విద్యార్థుల యొక్క తలిదండ్రులు,సమాజంలోని పెద్దలు యువత పాత్ర చాలా కీలకమైనదని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు.పిల్లలు బాగా చదువుకొని పాఠశాలకు,తల్లిదండ్రులకు,గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకు రావాలని సర్పంచ్ పాద్య రమేష్ అన్నారు.పాఠశాలలో రంగు రంగుల పూల మధ్య దీపాలు పిల్లలకు ఎంతో సంతోషాన్ని,ఆనందాన్ని కలిగించింది అనంతరం పిల్లలు ఉపాధ్యాయులు కలిసి నృత్యాలు చేశారు.పాటలు పాడారు ఈ సందర్భంగా పిల్లలకు స్వీట్లు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గురుస్వామి చాట్ల దామోదర్,ఎడబ్ల్యూడబ్ల్యూ సనీత,జ్యోతి,గమ్మి,విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు అదైర్య పడోద్దు,నేను అండగా ఉన్నా : మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట,డిసెంబర్ 14, ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అదైర్య పడోద్దని,మీ కష్టసుఖాల్లో నేను మీకు అండగా ఉంటానని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు.గురువారం మండలంలోని పడమటిగూడెం గ్రామానికి చెందిన పార్టీ నాయకులు పాతూరి మధుకర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో వారి స్వగృహాంలో పరమార్శించి,యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ....ఎన్నికల్లో గెలుపు ఓటములు సహాజమని తాను 40సంవత్సరాల నుండి ప్రజలతొనే కలిసి ఉన్నామని,ఓడిపోయినంత మాత్రాన ప్రజలు,పార్టీ కార్యకర్తలను విడిచిపెట్టెది లేదని ఎల్లవేళల అందుబాటులో ఉండి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకన్న,శ్రీశైలం,వీరునాయక్,వెంకట్‌రెడ్డి,వేదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బడిబయట పిల్లల గుర్తింపు సర్వే

తొర్రూరు,డిసెంబర్ 14,ప్రభాతవార్త



విద్యాశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బడి బయట పిల్లల గుర్తింపు సర్వే మండల వ్యాప్తంగా కొనసాగుతోంది.గురువారం మండలంలోని నాంచారి మడూరు,గుడిబండ తండా,సోమారం తదితర గ్రామాల్లో బడిబయట పిల్లలు గుర్తింపు సర్వే నిర్వహించారు.సీఆర్పీ వీణ మాటా ్లడుతూ గ్రామాల్లో బడిబయట ఉన్న పలిల్లలను గుర్తించే ప్రక్రియను చేపడుతున్నామని,సర్వేలో బడి బయట ఉన్న 6 నుంచి 14 ఏండ్ల వరకు,15 నుంచి 19 ఏండ్ల వరకు పిల్లలను గుర్తించి విద్యాశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రబంధ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయనున్నామన్నారు.బడి బయట పిల్లలను గుర్తించి సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామని పేర్కొన్నారు.బడీడు పిల్లలకు బడిలో చేర్పించడమే లక్ష్యమని,2024 జనవరి 10 వరకు సర్వే కొనసాగుతుందన్నారు. ఈ సర్వేలో సీఆర్పీలు కల్పన,రాధిక, భాస్కర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుసిబ్బందిపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తుల రిమాండ్

బచ్చన్నపేట, డిసెంబరు 14 ప్రభాతవార్త :

మద్యం మత్తులో పోలీసు సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తులను రిమాండ్‌కు తరలించిన సంఘటన బచ్చన్నపేటలో జరిగింది. స్ధానిక ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల మేరకు.. బొందుగుల గ్రామానికిచెందిన సూరసాయిప్రసాద్, జులుకుంట్ల సురేష్‌రెడ్డి, గంగరబోయిన అనిల్ అనే వ్యక్తులు బుధవారం సాయంత్రం టీఎస్ 36 టీఎ3186నంబరుగల ఆటోలో బచ్చన్నపేటలోని పోలీస్‌స్టేషన్‌కు మద్యం మత్తులో వచ్చి అక్కడ విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ నర్సి రెడ్డి, కానిస్టేబుల్ రాకేష్‌లపై దురుసుగా ప్రవర్తించారని, అలాగే అక్కడున్న సాధారణ ఫిర్యాదుదారులను కూడా భయభ్రాంతులకు గురిచేశారని, పోలీసులు వారిని ఎంత సముదాయించినా కూడా వినకుండా మద్యం మత్తులో పోలీసు వారి విధులకు ఆటంకం కలిగించగా వారిపై కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా వారికి 14రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి అమ్మచారిటబుల్ ట్రస్టు చేయూత

పాలకుర్తి, డిసెంబరు 14 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన గాదెపాక కొమురయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25కిలోల బియ్యం, నిత్యావసరాలను ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడిహరీష్ అందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన బండి భగవంత్ గౌడ్‌కు ట్రస్టు సభ్యులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుటుంబసభ్యులు గాదెపాక కుమార్, గాదెపాక మధు తదితరులు పాల్గొన్నారు.

## రామభక్తుల భద్రాచలం పాదయాత్ర

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

సంగారెడ్డి జిల్లా దెగుల్ వాడి గ్రామ శ్రీరామ సేవాసమితి భక్తస్వాములు పాదయాత్ర దీక్షతో గురువారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలకేంద్రానికి చేరుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లోక కల్యాణార్థం శ్రీ సీతారామచంద్రస్వామి కరుణ కటాక్షాలు అందరిపై ఎళ్లవేళలా ఉండేందుకై పాదయాత్రగా భద్రాచలం బయలుదేరడం జరిగిందని, రాబోయే వైకుంఠ ఏకాదశికి భద్రాద్రి చేరుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబదాస్, మోహన్‌రెడ్డి, సంగయ్య స్వామి, శ్రీనివాస్, నరసింహులు, భూమారెడ్డి, జ్ఞానేశ్వర్‌రెడ్డి, శివరాజ్‌స్వామి, రాజిరెడ్డి, పెట్టన్న, రాంరెడ్డి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం లేదని అధైర్య పడొద్దు

**ప్రజల పక్షాన పోరాటాలకు సిద్ధం కావాలి**

**మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్**



**గూడూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త**

ప్రభుత్వం లేదని బిఆర్ఎస్ శ్రేణులు ఎవరు కూడా అధైర్యపడొద్దని, ప్రతిపక్ష హోదాలో ప్రజల పక్షాన ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ కోరారు. గూడూరులో గురువారం నిర్వహించిన మండల బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ బండారం కొద్ది రోజుల్లోనే బయట పడుతుందని, అభివృద్ధి అనేది ఉత్తి మాటేనని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసి ఉంచిన అభివృద్ధి పనులను ఈ ప్రభుత్వం పూర్తి చేస్తే అదే చాలని అన్నారు. ఏదిఏమైనా ప్రజా తీర్పును గౌరవించాలని, కాంగ్రెస్‌ను గెలిపించుకోవడం ద్వారా ఏం కోల్పోయారో ముందుముందు వారికే తెలిసి వస్తుందన్నారు. మానుకోట నియోజకవర్గంలో బిఆర్ఎస్ శ్రేణులు ఏమాత్రం భయపడాల్సిన పని లేదని, వారికి అన్ని విధాలుగా తాను అండగా ఉంటానని అన్నారు. భూకబ్జాల పేరుతో తనను బదనాం చేసారని, కొంతమంది వెంట ఉంటూనే మోసం చేసారని, ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్యపెట్టారని శంకర్‌నాయక్ ఆవేదన వ్యక్తం చేసారు. పార్టీలో ఉంటూ పార్టీకి మోసం చేసిన వారిని వదిలేది లేదని, తానంటే ఏమిటో చూపిస్తానని, ఇక ఆట మొదలైందని అన్నారు. కన్నతల్లి లాంటి పార్టీని మోసం చేయాలనుకునే వారు పార్టీలో ఉండడం కన్నా పార్టీని వీడిపోవడమే మేలన్నారు. అలాంటి వారిని ఉపేక్షించేది లేదన్నారు. పదేళ్ళ సంక్షేమ ఫలాలు అనుభవించిన రైతులు, మహిళలు, దళితులు పార్టీని మోసం చేసారని ధ్వజమెత్తారు. నియోజ కవర్గంలోని నలుమూలల్లో జరిగిన ప్రతి అభివృద్ధి పనిపై తన పేరు కనబడుతుందన్నారు. మానుకోటలో సెంటర్‌లైటింగ్, మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటు తన కృషితో వచ్చినవేనని చెప్పుకోవడానికి గర్వంగా ఉంద న్నారు. రూ.5 కోట్ల వ్యయంతో పట్టణంలోని నిజాం చెరువుమీద రోడ్డు మంజూరు చేయిస్తే ఇప్పుడు ఆరోడ్డే లేకుండా చేసే ప్రయత్నంలో ఉన్నారన్నారు. రాజకీయాల్లో గెలుపుఓటములు సహజమని అంతమాత్రాన కృంగిపోనవసరం లేదన్నారు. ఓపిక, సహనం, ధైర్యం అనేది ఉంటే విజయం మన వెంటే ఉంటుందన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చూపించాలని, అందుకొరకు పార్టీ శ్రేణులందరు కలిసికట్టుగా ముందుకు నడవాలని కోరారు. తనది ప్రతీకారం కోరే నైజం కాదని చెపుతూనే తనను మోసం చేసిన వారిని వదిలిపెట్టేది లేదంటూ శంకర్‌నాయక్ వ్యాఖ్యానించడం గమనార్హం! పద్నాలుగేళ్ల పోరాడి, చావు నోట్లో తలపెట్టి, ఎందరో బిడ్డలు ప్రాణత్యాగం చేసి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ఊరికే వదిలిపెట్టబోదన్నారు. ఢిల్లీ పాలన, గడీల రాజ్యం ఎంతకాలం కొనసాగుతుందో ప్రజలే చూస్తారని అన్నారు.

**రాబోయే ప్రతి ఎన్నికలో బిఆర్ఎస్‌దే గెలుపు: బీరవెల్లి, కాసిం**

రాష్ట్రంలో రాబోయే ప్రతి ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసింలు అన్నారు. కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో ప్రజల బాగుకోసమే బిఆర్ఎస్ పని చేసిందని, వచ్చే స్థానిక సంస్థలు, పార్లమెంటు ఎన్నికలను ధీటుగా ఎదుర్కొనే దిశగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మండలంలో బిఆర్ఎస్‌కు చెందిన కొంతమంది కాంగ్రెస్‌కు అమ్ముడుపోయారన్నారు. ఎన్నికలప్పుడు మోసం చేసినవారు ముందుముందు పార్టీకి లాభం చేస్తారన్న నమ్మకం లేదని, వారికి వారై పార్టీ నుండి తప్పుకుంటే మంచిదని అన్నారు. మండలంలోని ముఖ్య నాయకులందరూ ఏకాభిప్రాయంతోనే పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని, ఎవరికి ఎలాంటి అపోహలు అవసరం లేదని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు గడువు దాటిన మరుసటి రోజు నుండి ఇక యుద్ధమేనని, వారి వైఫల్యాలపై రైతులు, మహిళలు, కార్మికులతో రోడ్లపైకి చేరి పోరాటాలు తప్పవని అన్నారు. ఇందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైస్‌ఎంపిపి ఆరె వీరన్న, మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటకృష్ణారెడ్డి, సురేందర్, బోడ కిషన్, ముక్కా లక్ష్మణ్‌రావు, సంపత్‌రావులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.




## మంత్రి సీతక్కను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**గంగారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త**

మండలానికి చెందిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు రాష్ట్ర పంచాయత్‌రాజ్, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీతక్క రాష్ట్ర మంత్రి గా గురువారం భాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా హైదరాబాద్ తరలివెల్లిన నాయకులు క్యాంప్ కార్యాలయంలో మంత్రిని కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి ఈసం రమసురేష్, పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంక టేశ్వర్లు, సర్పంచ్‌లు చింత సారక్క, చుంచ వెంకటలక్ష్మి, చెరుకుల సారలక్ష్మి, మాజీ సర్పంచ్ సమ్మక్క, ఈసం నర్సక్క, పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం



**కేసముద్రం, డిసెంబర్ 14, ప్రభాతవార్త**

హెచ్ఐవిపై అవగాహన కలిగిం చేందుకు చేపడుతున్న కార్యక్ర మాలలో భాగంగా కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన చిత్రలేఖన, ముగ్గుల పోటీలలో విజేతలైన వారికి గురువారం బహుమతులను అందజేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ప్రాజెక్టు మేనేజర్ శాంతరాజ్ పాల్గొని మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిస లవుతున్న యవత తప్పుడు మార్గాల్లో వ్యవహరిస్తూ చెడు వ్యవసనాల పాలై హెచ్ఐవి బారిన పడుతున్నారన్నారు. హెచ్ఐవి వ్యాప్తిని తగ్గించే క్రమంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 1న ఏయిడ్స్ దినాన్ని పురస్కరించుకొని కళాశాల విద్యార్థులకు హెచ్ఐవిపై అవగాహన కలిగించే విధంగా చిత్రలేఖనం, ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని, వారికి బహుమతులు పంపిణి చేయడం జరుగుతున్నదన్నారు. ప్రిన్సిపాల్ అజీజ్‌బేగ్, ఎఎస్ఐ రాజ య్య, అధ్యాపకులు కృష్ణప్రసాద్, బాలకృష్ణ, సంస్థ ఉద్యోగి శాంతారాణి, అవుట్‌రిచ్ వర్కర్ రమాదేవి, సిబ్బంది సరోజన, జ్యోతి, మణికంఠ పాల్గొన్నారు.

# జాతీయ క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన



**కొత్తగూడ డిసెంబర్ 14 ప్రభాతవార్త**

కొత్తగూడ మండల స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికైన సందర్భంగా విద్యార్థులను మంగళవారం మహబూబాబాద్ జిల్లా టిడబ్ల్యు డిడి ఎర్రయ్య, ఏటీడబ్ల్యూవో భాస్కర్, హెచ్ఎం తోలెం దేవదాసు, వార్డెన్, పిడి వెంకన్నలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ నెల 8 నుండి 10 తేది వరకు మంచిర్యాల్ జిల్లాలో జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి 14 సంవత్సరాల విభాగంలో బాలురు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు 9వ తరగతికి చెందిన బి రాహుల్ బాబు, 8వ తరగతి కి చెందిన ఈ సాయితేజ, గెలుపొందగా 4 తరగతి కి చెందిన డి గాంధీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలు డిల్లీ లో ఈనెల 16 నుండి 22 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే బాస్కెట్ బాల్ రాష్ట్ర స్థాయిలో రంగారెడ్డి జిల్లాలో 8 నుండి 10 తేది వరకు జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి 14 సంవత్సరాల విభాగంలో బాలురు పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబర్చి 8వ తరగతికి చెందిన బి రాహుల్ బాబు ఎంపిక కావడం జరిగిందని అన్నారు. ఈ పోటీలు హర్యానలో నిర్వహి ంచడం జరుగుతాయని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అథ్లెటిక్స్‌కు ఎంపికైన విద్యార్థులు లాంగ్ జెంప్‌లో ఎం చరణ్ 600 మీటర్స్, బి శివగణేష్ 100 మీటర్స్, కె గగన్ చందర్, ఈ విష్ణుతేజ 5 కిలో మీటర్లలో విజయం సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు ఎస్ సుబ్బారావు, బి శ్రీనివాస చార్య, సిహెచ్ శ్రీనివాస్, ఎస్ వెంకటయ్య, డి పాపయ్య, ఎం శ్రీను, బి రాకేష్ శర్మ, ఎ జంపయ్య, బి నాగేశ్వరావు, వి పుష్పలత, రమేష్, పిఈటి ప్రవీన్, స్పోర్ట్స్ స్కూల్ కోచెస్ జి ధనంజీ, ఎన్ సుధీర్‌లు భినందించారు.

## బాలవికాస సహకారంతో చేతిపంపుల ఏర్పాటు



**గూడూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త**

మండలంలోని ఏపూరు గ్రామ పంచాయతి పరిధిలోని టేకులతండాలో బాలవికాస సహకారంతో తండావాసుల సౌకర్యం కొరకు చేతిపంపు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ వాంకుడోతు మౌనికదిలీప్‌నాయక్ తెలిపారు. ప్రజల మంచినీటి అవసరాల ధృష్ట్యా బాలవికాస సంస్థ వారిని కోరగానే వెంటనే స్పందించారని తెలిపారు. గతంలో గ్రామంలో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేసారని, ఇప్పుడు టేకులతండాలో బోర్ వేయించారని తెలిపారు. అదేవిధంగా బ్రాహ్మణపల్లి గ్రామంలో కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయంలో కూడా బాలవికాస ఆధ్వర్యంలో చేతి పంపు వేయించి నీటి సౌకర్యాన్ని మెరుగు పరచేందుకు కృషి చేసారని తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చే క్రమంలో కోరిన వెంటనే సహకరించిన బాలవికాస సంస్థ వారికి సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. తమ తండాలో కొత్తగా చేతి పంపు ఏర్పాటుపై టేకులతండావాసులు కూడా హర్షం వ్యక్తం చేసారు.

## స్వయం పాలన కొరకు పోరాడాలి



**గూడూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త**

స్వయం పాలన దిశవైపు ఆదివాసీలు పోరాటాలకు సిద్ధం కావాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన తుడుందెబ్బ ఏకీకరణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం గిరిజన చట్టాలను పకడ్బ ంధీగా అమలు పరిచే విధంగా ఉద్య మించేందుకు ఆదివాసీ సంఘాలన్నీ ఏకతాటిమీదికి రావాలని కోరారు. సంఘం ఏకీకరణలో భాగంగా రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్‌గా అల్లం నరేంద్రను ఎన్నికున్నారు. అదేవిధంగా ఏకీకరణ సాధన కమిటీ సభ్యులుగా దబ్బకట్ల సుమన్, అల్లం కోటి, గొగ్గల రామస్వామి, బొల్లి సారయ్య, కుడిమెత శ్రీనివాస్, వజ్జ ప్రవీణ్, బంధం శ్రీనులతో సహా 9 మందిని నియమించినట్లు ప్రకటించారు. ఈ కమిటీ సభ్యులందరూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో పర్యటించి ఏకీకరణ కొరకు ఆదివాసీ సంఘాలను కలవడం జరుగుతుందన్నారు. ఇంకా ఈ సమావేశంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు, సలహాదారు పొడుగు శ్రీనాథ్, వ్యవస్థాపక సభ్యుడు కల్తీ వీరస్వామి, సహాయ కార్యదర్శి అల్లం కోటి, తాటి మధు, వాసం ఆనంద్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**మొదటి పేజి తరువాయి**

ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు 171 ప్రారంభించి సహకార శాఖ, ఐకేపీ ఆధ్వర్యంలో 73,821.480 మెట్రిక్ టన్నులు కొనుగోళ్ల చేశామని, 118సెంటర్లలో ధాన్యం కొనుగోలు లక్ష్యాలు పూర్తిచేశామని, మిగతా 53కేంద్రాల ద్వారా ఇంకా జిల్లాలో 3,627టన్నుల ధాన్యం కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి ఓపీఎంఎస్‌లో రైతుల కొనుగోలు వివరాలు ఎంటర్‌చేసి రైతులకు డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. సీఎంఆర్



ఖరీఫ్ వానా కాలం, సీజన్‌లో 90శాతం రబీ, 26శాతం సీజన్‌లో లక్ష్యం పూర్తి చేశామని మిగిలిన లక్ష్యాలను వెంటనే పూర్తిచేయుటకు చర్యలు తీసుకు న్నామని అన్నారు. ఈ సమీక్ష సమా వేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ సుహాసిని, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, డీఆర్‌డీవో ఏపీడీ నూరుద్దీన్, డీఎం సివిల్‌సప్లయ్ ప్రసాద్, డీసీఓ రాజేందర్‌రెడ్డి, డీటీ శ్రీనివాస్, ఏపీఎం రాజేంద్రప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కార్యకర్తలెవరూ అధైర్య పడొద్దు అండగా ఉంటా..

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

*దేవరుప్పుల, డిసెంబరు 14 ప్రభాతవార్త :*

కార్యకర్తలు ఎవరుకూడా అధైర్యపడద్దని మీకు వెన్నంటి నేనుంటానని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. దేవరుప్పుల మండలకేంద్రంలోని తిరుమల గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి దయాకర్ రావు పాల్గొని నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ కార్యకర్తలు ఎవరుకూడా అధైర్యపడద్దని మీకు వెన్నంటి నేనుంటానని, పాలకుర్తి నియోజ కవర్గ ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, ఎవరైనా నాయ కులను, కార్యకర్తలని కాంగ్రెస్ పార్టీ వారు ఇబ్బందిపెడితే వారికి అండగా ఉండి కాపాడు కుంటాన న్నారు. ఎన్నికల తరువాత నియోజక వర్గంలో జరుగుతున్న పరిణామాలు ప్రజలు గమ నిస్తున్నారని, రాబోయే రోజుల్లో వచ్చే ఎన్నికలకు నాయ కులు, కార్యకర్తలు సిద్ధం కావాలని,



పాలకుర్తి నియోజ కవర్గంను అన్ని విధాల అభివృద్ధి చేసింది మనమేనని, చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్ర మాలు చేశామని, నియోజకవర్గ ప్రజా సమస్యలపై పోరాటం కొనసా గుతుందని, పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధపడవద్దన్నారు. పదవిలో ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి కష్టసుఖాలలో అండగా ఉంటా నని దయాకర్‌రావు తెలిపారు. సమావేశంలో మండల ప్రజాప్రతినిధులు, గ్రామపార్టీ అధ్య క్షులు, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమీకృత జిల్లా కలెక్టరేట్ నిర్మాణ పనుల పర్యవేక్షణ

**మొదటి పేజి తరువాయి**

గురువారం వరంగల్ అజాం జాహిమిల్ గ్రౌండ్స్‌లో వరంగల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణ పనులను కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవన సముదాయ నిర్మాణం ఫౌండేషన్ లెవల్ పూర్తి చేసుకుని వెంటల్ లెవల్‌కి చేరుకున్నాయని అన్నారు. మ్యాప్‌ను పరిశీలించి దాని ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. రూ.80 కోట్ల వ్యయంతో కొనసాగుతున్న నిర్మాణ





పనులపై ఎప్పటికపుడు సమీక్షలతో త్వరితంగా పూర్తి చేయటానికి అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ క్వార్టర్సు నిర్మించే ప్రాంతాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బి ఎస్‌సి నాగేందర్, ఇఇ జితేందర్‌రెడ్డి, డిఇ రాజు, ఏఈ శ్రీకాంత్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**ఈవిఎం గోడౌన్ నిర్మాణ ప్రగతిని పరిశీలించిన కలెక్టర్**

అనంతరం గీసుకొండ మండలం కొనై మాకుల గ్రామంలో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకుని ముగింపు దశలో ఉన్న ఈవిఎం గోడౌన్ భవనాన్ని కలెక్టర్ పి.ప్రావీణ్య పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో నిర్మాణ పనులు పూర్తి చేసుకుని ముగింపు దశకు చేరుకున్నదని, పినిషింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్అండ్‌బి ఎస్‌సి నాగేందర్‌రావు, ఇఇ జితేందర్‌రెడ్డి, సంబంధితాధికారులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

తెలంగాణ రాష్ట్ర నూతన ఉప ముఖ్యమంత్రి, మంత్రులను వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు హైదరాబాద్ డా. బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు, దుద్దిల్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజ నర్సింహా, పొంగు లేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తం కుమా ర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తం, పద్మ వతిలను మర్యాద పూర్వ కంగా కలిసి బోకే ఇచ్చి శుభా కాంక్షలు తెలియ జేశారు.



## ఓటర్ల జాబితాను పక్కాగా చేపట్టాలి

*మహబూబాబాద్,డిసెంబర్14,ప్రభాతవార్త*

ఓటర్ల జాబితాను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సెకండరి సమ్మర్ రివిజన్ ప్రణాళికను సంబందిత అధికారులతో సమీక్షించారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్ల జాబితా పటిష్టంగా రూపొందించాలన్నారు. 1.1.2024నాటికి అర్హత గల ఓటర్లకు ఓటు హక్కు కల్పిస్తూ పక్కా నివేదిక రూపొందించాలని సూచించారు. ఫారం-6,7,8లను బిఎల్‌ఓల ద్వారా ఓటర్లకు అందిస్తూ పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికకు కృషి చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, ఓటర్ల సంఖ్య ఆధారంగా అదనంగా ఏర్పాటు చేయాల్సి న పోలింగ్ స్టేషన్‌లను ముందుగా గుర్తించాలని, ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు, తొలగింపులు వంటి చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో ఎన్నికల విభాగం తహశీల్దారు పవన్‌కుమార్, ఈడిఎం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు వైద్యసేవలు

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రశాంత్**

*జనగామ టౌన్, డిసెంబరు 14 ప్రభాతవార్త :*



రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమం(ఆర్‌బీఎస్‌కె)లో భాగంగా అంగన్‌వాడీ, పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు వైద్యసేవలు అందిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్ తెలిపారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానికంగా అంగన్‌వాడీకేంద్రాలు, పాఠశాలల్లోని విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ పాఠశాలలో గుర్తించిన టంగ్‌టై (నాలుక అతుక్కొని) ఉన్న విద్యార్థులు మల్లేశ్వరి, సృజన, యం.షామిర్, ఉషశ్రీలకు ఉచితంగా గురువారం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్, జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీవాణి, ఆర్‌బీఎస్‌కె నోడల్ ఆఫీసర్ డాక్టర్ రజని, ఫార్మాసిస్టు సాయికుమార్, వైద్యసిబ్బంది అనూష, సరిత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ పశువుల రవాణాను అడ్డుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

*రఘునాథపల్లి, డిసెంబరు 14 ప్రభాతవార్త :*

నిబంధనలకు విరుద్ధంగా పశువులను అక్రమంగా తరలిస్తున్న ముఠా సభ్యులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన మండలంలోని కోమల్ల టోల్‌గేట్ వద్ద గురువారం చోటుచేసుకుంది. టాస్క్‌ఫోర్స్ సీఐ పులి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడెం జిల్లా చర్ల నుంచి హైదరాబాద్‌లోని బహుదూరుపూర్కు మూడు డీసీఎంలలో సుమారు 68పశువులను తరలిస్తుండగా పక్కా సమాచారంతో టోల్‌గేట్ వద్ద టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆదేశాల మేరకు పట్టుకఉని తరలిస్తున్న వారి నుంచి మూడు డీసీఎంలు, ఎనిమిది సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని పశువులను తరలిస్తున్న కాళ్ల క్రిష్ణ (కొత్తగూడెం), గుండాటి చంటి(మంగపేట), తిపనపెల్లి నరేందర్(ఏటూరునాగారం), ఎండి.ఇర్ఫాన్(ఏటూరునాగారం), గౌస్(పాల్వంచ భద్రాద్రి కొత్తగూడెం), మొర్రె కిరణ్(మంగపేట), బానోతు మధు (కోదాడ)లకు చెందిన వారిని అదుపులోకి తీసుకొని స్థానిక పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూగజీవులను స్వేచ్ఛగా తిరగనీయాలని, నోరులేని పశువులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమంగా కోతకు మండీలకు తరలించరాదని, ఇది చట్టవిరుద్ధమని ఆయన అన్నారు. అక్రమంగా పశువులను తరలిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ సీఐ పులి రమేష్, రాంబాబు, ఎస్‌ఐలు శరత్, లవకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

